స్వాధీనము 1925 జ్యేష్ఠ సం. ఎ. 92

గోలకొండ పత్రిక

సంపాదకుడు:- ఎన్. నరోత్తమరెడ్డి ఎం.ఏ

సంపుటి 16 * సంచిక 8 | హైదరాబాద్ 8-1-63 మంగళవారం * 4 పేజీలు 7 నయాపైసలు

పక్షుల కిలకిలారావముల "సెన్సరు"

మాస్కో, జనవరి 7

లెనిన్ గ్రాడ్ విశ్వవిద్యాలయానికి చెందిన సైంటిఫిక్ అలెగ్జిమచ్చెవిస్కీ దగ్గర ఒక ఆసక్తికరమైన సంకలనం వున్నది. సోవియట్ దేశపు అడవుల్లోవుండే పక్షుల కిలకిలా రావముల సంకలనమది. అవన్నీ టేప్ రికార్డు చేయబడ్డాయి. ఆయన అనేక పద్యాయాలు సంశోధనా దశాబ్దాలతో వెళ్ళి నప్పుడు వీటిని సేకరించాడు. అవి వివిధ ఋతువుల్లో దినపు వివిధ సమయాల్లో రికార్డు చేయబడ్డాయి. ఈ ధ్వనులను రికార్డు చేయటానికి ఆయన ఒక్కొక్కసారి కొన్ని రోజుల పాటు పక్షులను చెన్నంటుతూ వుండేవాడు. మచ్చే విస్కీ పక్షుల "భాషను" అవగాహన చేసుకొన్నారు. ధ్వనుల ద్వారా అవి వ్యక్తంచేసే విషయాలను ఆయన గ్రహించగలడు.

9 మంది డిటెన్యూల విడుదలకు రాష్ట్రప్రభుత్వ నిర్ణయం

హైదరాబాదు, జనవరి 7: భారత రక్షణ నిబంధనల అనుసరించి ఈమధ్య ప్రభుత్వము నిర్బంధములోకి తీసుకున్న వారిలో ఈ దిగువ పేర్కొన్న వారిని వెంటనే విడుదల చేయుటకు రాష్ట్రప్రభుత్వము నిర్ణయించింది.

1. వేములపల్లి శ్రీకృష్ణ ఎం.ఎల్.ఎ. 2. ఎం.వి. భగవంతం. 3. పిల్లల మర్రి వెంకటేశ్వర్లు ఎం.ఎల్.ఎ. 4. కంభంపాటి సత్యనారాయణ 5. పేటుకూరి బలరామమూర్తి 6. టి. ఎస్.ఆర్. వి. శాస్త్రి 7. తోట్య భట్ల సత్యనారాయణ 8. వెళ్కులపూడి రామారావు 9. వి. అనంతరామయ్య.

కొలంబో రాజ్యాల ప్రతిపాదనలకు చైనా సమ్మతి?

సరిహద్దు వివాద పరిష్కారానికి దారి తీయగలవని తలంపు

సమావేశమైన ఆరు ఆఫ్రికా ఆసియా రాజ్యాలు చేసిన ప్రతిపాదనల తమ ప్రభుత్వము సాభిప్రాయముగా అంగీకరించిందని చైనా నేడు ప్రకటించింది.

చైనా నాయకులు మరియు కొలంబో సమావేశ రాజ్యాల ప్రతినిధుల మధ్య జరిగిన సంప్రదింపులపై విడుదల చేయబడిన అధికార ప్రకటనలో కొలంబో రాజ్యాల ప్రతిపాదనలు ప్రస్తుతానికి వెల్లడి చేయబడలేదని తెలుపబడినది.

కొలంబో రాజ్యాల ప్రతిపాదనలు సరిహద్దు వివాద పరిష్కారానికై సంప్రదింపులు ప్రారంభించడానికి ఉపకరింపగలవని పెకింగ్ ప్రభుత్వం భావిస్తున్నదని చైనా ఏకపక్షంగా పోరాట విరమణను చేసి తన సైన్యాల ఉపసంహరించుకొంటుండటంవల్ల సరిహద్దు వివాద పరిష్కారానికి వాస్తవంగా చైనా అభిలషిస్తున్నదని శ్రీమతి సిరిమావో భావిస్తున్నదని తెలియబడింది.

చౌఎన్ లై ఆరు తటస్థదేశాలు ఈ సమస్యా పరిష్కారానికయి దోహదం ఇవ్వవూనుకొనందుకు వానిని అభినందించాడని తెలుపబడింది. శ్రీమతి బండారునాయకే ఢిల్లీ వెళ్ళి ప్రధాని నెహ్రూతో తమ ప్రతిపాదనల నర్పించి భారతప్రభుత్వఅభిప్రాయాల ఆరు తటస్థ రాజ్యాలకు తెలిపేవరకు చైనా ఈ ప్రతిపాదనపై తన అభిప్రాయాల ప్రకటించబోదు.

మావ్ సేటుంగ్‌తో సమావేశం

చైనా కమ్యూనిస్టు పార్టీ చైర్‌మెన్ మావ్ సేటుంగ్ నేడు సిలోన్ ప్రధాని సిరిమావో బండారునాయకేను ఇండోనేషియా విదేశాంగ మంత్రి డా॥ సుబాంద్రియోను వేర్వేరుగా కలుసుకొన్నారని స్నేహ సుహృద్భావ పూర్వక సంప్రదింపులు పరస్పరం జరిగినవని ప్రకటింపబడింది.

మావ్ సేటుంగును సిలోన్ ప్రధాని ఇండోనేషియా విదేశాంగ మంత్రి "హాంగ్ చో" తో కలుసుకున్నారని తలచబడుతున్నది. వీరిమైట చైనా ప్రధాని చౌఎన్ లై, విదేశాంగమంత్రి మార్షల్ చెన్ యీ గూడా హాంగ్ చో వెళ్ళారట. శ్రీమతి బండారునాయకే ఢిల్లీ! ఇక్కడినుండి 9 వ తేదీన బయలుదేరుతుంది.

9వ తేదీన ఢిల్లీకి శ్రీమతి సిరిమావో ప్రయాణం

పెకింగ్, జనవరి 7

ఇండియా-చైనా సరిహద్దు వివాద పరిష్కారానికై కొలంబోలో

శ్రీ ఎ-సి-కి వేసిన పూలదండ వేలం

తిప్పర్తి, జన 7

తిప్పర్తిలో విద్యుచ్ఛక్తి ప్రారంభోత్సవ సందర్భముగా జరిగిన సభలో ఇరిగేషన్ మంత్రి శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డికి వేయబడిన పూలమాల వేలము వేయగా రు 1116 లకు శ్రీ పల్లపోతి వీరయ్య కొన్నారు.

సర్వారాం రోడ్ ప్రారంభోత్సవానికై మంత్రి వాడిన కారు కూడా వేలము వేయగా శ్రీ తిరిగెలరామయ్య రు 500 కు కొన్నారు. విద్యుచ్ఛక్తి ప్రారంభోత్సవానికి మంత్రి వాడిన మెయిన్ స్విచ్‌ను శ్రీ నివాసరావు రు 116 లకు కొన్నారు.

సోమశేఖరశర్మ అస్తమయం దేశ సంస్కృతికే లోటు

శ్రీ దేవులపల్లి రామానుజరావు అశ్రుతర్పణం

హైదరాబాదు, జనవరి 7

శ్రీ మల్లంపల్లి సోమశేఖరశర్మ అస్తమయంపట్ల తమ ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తపరుస్తూ రాష్ట్రసాహిత్య అకాడమీ కార్యదర్శి శ్రీ దేవులపల్లి రామానుజరావు దక్షిణభారత చారిత్రక పరిశోధకులలో ఉన్నతోన్నతుని మనము కోల్పోయామన్నారు.

శాసనాలను పరిశోధించి లిపులను విపులీకరించడములో ఆయనకు ఆయనే సాటి. దక్షిణ భారతదేశ చరిత్రను సముజ్జ్వలము చేసిన ఎన్నో శాసనాలను పరిశోధించి వెలుగుకు తెచ్చారు. ఆయన అపారధారణ శేముషిగల పండితుడు, రచయితగా ఆయన పేర్కొనికగన్న కథనశీలి. ఆంధ్రుల చరిత్రకు, భారతీయసంస్కృతికి ఆయనమృతివల్ల తీరనిలోటేర్పడిందని శ్రీ రామానుజరావు తమఅశ్రుతర్పణములో పేర్కొన్నారు.

శ్రీ సోమశేఖర శర్మ రాష్ట్రసాహిత్య అకాడమీ సభ్యులు కూడా. ఆయన ఆత్మశాంతికయి శ్రీ రామానుజరావు భగవానునిప్రార్థిస్తూ తమ సంతాప ప్రకటనలో శర్మగారి బహువిధ ప్రజ్ఞకు జోహార్లర్పించారు.

తెలుగుభాషా సమితి

తెలుగుభాషాసమితి హైదరాబాదు కార్యాలయపు సిబ్బంది కార్యదర్శి డా॥ డి. వి. సుబ్బారెడ్డిగారి అధ్యక్షతను సమావేశమును జరిపి యీక్రింది తీర్మానమును ఆమోదించిరి.

ప్రఖ్యాత చారిత్రక పరిశోధకులు, రచయితలు తెలుగుభాషా సమితివారి "తెలుగు సంస్కృతి" సంపుటముల సంగ్రాహకులును అయిన శ్రీ మల్లంపల్లి సోమశేఖర శర్మగారి అకాల మరణమునకు గాఢసంతాపమును వెల్లడించుచూ, వారిఆత్మకు శాంతిని ప్రసాదించునట్లు భగవంతుని ప్రార్థించుచూ తీర్మానించడమైనది.

ఈ తీర్మానము నకలును కీర్తిశేషుని కుటుంబమునకు తీర్మానించడమైనది.

వారి గౌరవార్థము కార్యాలయం యీ రోజున మూసివేయడమైనది.

కమ్యూనిస్టు పార్టీ కేంద్ర కార్యవర్గ సమావేశం

న్యూఢిల్లీ, జనవరి 7

ఫిబ్రవరి 17 నుండి భారత కమ్యూనిస్టుపార్టీ కేంద్ర కార్యవర్గం ఢిల్లీలో సమావేశమవుతుంది. ఈ సమావేశంలో యూరోపులో జాగ్రు కార్యాలు నర్యటించి వచ్చిన పార్టీ చైర్‌మెన్ ఎస్. ఎ. డాంగే నివేదిక పరిశీలించబడుతుంది దేశపు రాజకీయ పరిణామాలు గూడా చర్చింపబడుతవి.

కందుకూరిపై తపాలా బిళ్ళ

కేంద్ర ప్రభుత్వం విడుదల చేయగలదట

హైదరాబాదు, జనవరి 7

1848నుండి 1919 వరకు జీవించి ఆంధ్రీంజాగృతికి అపారముగా కృషి చేసిన శ్రీ కందుకూరి వీరేశలింగము పంతులు సంస్మరణార్థము భారతప్రభుత్వము తపాలాబిళ్ళను విడుదల చేయ నిర్ణయించింది.

కందుకూరి సంస్మరణోత్సవ సందర్భంగా నేటి సాయంతము రవీంద్ర భారతిలో జరిగిన సభలో శ్రీ అవుల పాండురంగరావు ఈ అంశాన్ని వెల్లడి చేశారు. కేంద్ర సమాచార బ్రాడ్‌కాస్టింగ్ మంత్రాలయము కందుకూరి జీవితముపై ఒక డాక్యుమెంటరీని గూడా తీయనున్నదని వీరు తెలిపారు. కందుకూరి సంస్మరణోత్సవాల రాష్ట్ర గవర్నరు ఎస్.ఎం. శ్రీ వరగిరి ప్రారంభించగా ఈ కార్యక్రమానికి రాష్ట్ర ప్రధాన న్యాయమూర్తి శ్రీ పి. చంద్రారెడ్డి అధ్యక్షత వహించారు. ప్రధాని నెహ్రూ కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ సంజీవయ్య కేంద్ర సమాచార మంత్రి డాక్టర్ బి. గోపాలరెడ్డి కేరళ, పశ్చిమబెంగాల్ గవర్నర్‌లు సందేశాలు పంపారు.

రిహాండ్ ప్రాజెక్టుకు శ్రీనెహ్రూ ఆవిష్కరణ

దేశ రక్షణలో ఇటువంటి ప్రాజెక్టులే ప్రధాన పాత్ర వహిస్తాయని ఉద్బోధ

రిహాండ్, జనవరి 7

ప్రపంచంలోకెల్ల పెద్ద నదీలోయ అభివృద్ధి ప్రాజెక్టుల్లో ఒకటిగా 18 కోట్లవిలువ నిర్మాణమైన రిహాండ్ ప్రాజెక్టుకు లాంఛన ప్రాయంగా నేడు ప్రధాని శ్రీ నెహ్రూ ప్రారంభోత్సవం జరిపి భారత ప్రజానీకానికి అంకితమిచ్చారు.

దేశరక్షణ కృషిలో రిహాండ్ ప్రాజెక్టులవంటివెంతో ప్రధానపాత్ర వహిస్తాయని ఆయన పేర్కొన్నారు. రిహాండ్ ప్రాజెక్టు పవర్ హౌస్ ద్వారా ఉత్పత్తి అయ్యే విద్యుచ్ఛక్తి అనేక గృహాలకు వెలుగు ప్రసాదించడమేకాక అనేక పరిశ్రమలకు జీవనాడి కాగలదన్నారు.

చైనా దండయాత్రను ప్రస్తావించి భారత దేశము యీ యుద్ధాలకు మదూరముగాఉండి తన కాలాన్ని సంపత్తిని ఆర్థికాభ్యున్నతికి వినియోగించాలని ఎంత ఆతురతచూపినా బలవంతాన మరల్ని చైనా యుద్ధరంగానికి లాగిందని ప్రధాని అన్నారు. మన ఇంట్లో బందిపోటు దొంగ ప్రవేశిస్తే ఇక ఆలోచనకు తావెక్కడిది, అతనిని ఎదుర్కొని పారదోలడమే కర్తవ్యం, ఇదే కర్తవ్యముతో యీనాడు భారత దేశము కృషిచేస్తున్నదని శ్రీ నెహ్రూ ఉద్బోధించారు.

రిహాండ్ ప్రాజెక్టు విశేషాలు

ప్రధాని నెహ్రూ నేడు ఆవిష్కరించిన రిహాండ్ ఆనకట్ట ప్రపంచంలో చాల పెద్ద నదీలోయ అభివృద్ధి నిర్మాణాలలో ఒకటి.

ఈ ఆనకట్ట నిర్మాణానికి 18 కోట్ల రూపాయలు అయింది. ఇందులో నూరింట 82 వంతులు ఖర్చులకు అమెరికా సహాయము సరిపోయింది. అమెరికా సహాయములో 60 లక్షల డాలర్లు (290 లక్షల రూపాయలకు సమమైన అమెరికన్ ద్రవ్యము) గాంటు (విరాళము) కూడా ఉన్నది. ఈ ఆనకట్టకు విదేశాలనుంచి తెప్పించవలసి వచ్చిన భారీ యంత్రసామగ్రి రామగోలుకు ఈ డాలర్ సహాయము తోడ్పడింది.

అమెరికా అంతర్జాతీయాభివృద్ధి సంస్థ కొత్తడైరెక్టర్ డేవిడ్ ఇ. కెల్, అమెరికా రాయబారి జాన్ కెనెత్ గాల్‌బ్రేత్, రాయబార కార్యాలయ ఇతర ఉద్యోగులు కొందరు ఈ ఉత్సవములో పాల్గొన్నారు.

ఈఆనకట్ట నిర్మాణానికి సంబంధించి అమెరికా సహకారము 1947 నుంచి జరుగుతున్నది. అన వత్సరము, ఆనకట్టల నిర్మాణాలలో ప్రామాణికుడైన అమెరికను నిపుణుడు డాక్టర్ కె. ఎల్. నేవేజ్ ఈ ఆనకట్ట నిర్మాణాన్ని గురించిన ప్రాథమిక పరిశీలనలు గావించారు. 1957-1959 సంవత్సరాల మధ్య మరొక అమెరికన్ ఇంజనీర్ హెచ్. ఏ. టేలర్ ఆనకట్ట నిర్మాణ సలహాదారుగా పనిచేశారు.

ఈ రిహాండ్ ఆనకట్టనిర్మాణమువల్ల ఉత్తరప్రదేశ్ గోవింద వల్లభ్‌పంత్ సాగర్ రిజర్వాయరు ఇండియాలో ఇంతవరకు గల ఇటువంటి వాటిల్లోకెల్లా పెద్దది. దీనిలో 86 లక్షల ఎకరాల అడుగు నీరునిల్వ ఉంటుంది. ఈ నీరు 180 చదరపు మైళ్ళమేర విస్తరించి ఉంటుంది. రిహాండ్ విద్యుదుత్పత్తి యంత్రాగారము 2,50,000 కిలోవాట్ల శక్తి గలది. ఇక్కడ లభించే విద్యుచ్ఛక్తి ఖనిజ సంపద సమృద్ధిగుగాగల ఈ ప్రాంతములో అభివృద్ధిని త్వరగా సాధించటానికి తోడ్పడుతుంది. ఈ ఆనకట్ట క్రింద ఉత్తరప్రదేశ్, బీహార్ రాష్ట్రాలలో 20 లక్ష ఎకరాల పొలాన్ని సాగులోకి తేవచ్చు. ఇక్కడి విద్యుచ్ఛక్తితో పనిచేసే గొట్టపు బావుల ద్వారాను, సోనేకాలువల ద్వారా ఈ ప్రాజెక్టు నుంచి ఎకరముగా లభించే ఆదనపునీటి ద్వారాను ఇది సాధ్యపడుతుంది.

ఇండియా ఆర్థికాభివృద్ధికి విద్యుచ్ఛక్తి ఉత్పత్తిని చాలినంతగా విస్తరించటము ప్రధానావసరముగా ఉన్నది. ఇండియా ప్రభుత్వము పంచవర్ష ప్రణాళికలో విద్యుదుత్పత్తికి అధిక ప్రాధాన్యమిస్తున్నది. ఈ ముఖ్యఆర్థికాభివృద్ధి కృషిలో అమెరికా గణనీయమైన భూమిక నిర్వహిస్తున్నది.

సిలోన్‌లో అధిక వర్షాలు

కొలంబో, జనవరి 7

సిలోన్‌లోని ఉత్తర మరియు తూర్పు రాష్ట్రాలలో గడచిన కొన్ని దినాల నుండి కురిసిన భారీ వర్షాలు పలు ప్రాంతాల జలమయం చేశాయి. రోడ్డు రైలు సంబంధాలకు అంతరాయం కల్గించాయి. ఈ వరదల వల్ల వరిచేలు కూరగాయల తోటలకు నష్టం కల్గింది.

కిన్నెరసాని ప్రాజెక్టు, థర్మల్ పవర్ ప్లాంట్ నిర్మాణానికి సంబంధించిన పథకాలను ప్రసంగ వ్యాసంకాయ పరచ వలసి వున్నదని దిల్లీ చెందిన కార్యకలాపాలు పోత్సాహకరంగా పొగుమన్నాయని ఆయన చెప్పారు.

యు. పి, బిహార్లలో చమురు గనుల అన్వేషణ

ఒక ఇటాలియన్ సంస్థలోకలిసి త్వరలో పని ప్రారంభం

లక్నో, జనవరి 7

ఒక ఇటాలియన్ సంస్థ సహాయంతో భారతప్రభుత్వ మూడు చమురు వాయువుల కమిషన్‌వారు యు. పి. బిహార్లలోని కొన్ని నిర్దిష్ట ప్రదేశాల్లో చమురుకై అన్వేషణసాగించనున్నట్లు కేంద్ర ఇంధనాలశాఖ మంత్రి శ్రీ కె. డి. మాలవీయ తెలిపారు.

కొనిన్న శ్రీ మాలవీయ భారత భూగర్భ శాస్త్రపరిశోధనశాఖ ఉత్తర ప్రాంత కార్యాలయ సిబ్బంది సమావేశంలో ప్రసంగిస్తూ యు. పి. బిహార్లలో ఇటలీసంస్థతోకలిసి మూడు చమురు వాయువుల కమీషన్ 6 వేల మీటర్ల మొత్తం లోతుకు త్రవ్వకము జరుపనున్నట్లు ప్రకటించారు.

వచ్చిమ యు.పి. లో మూడు చమురు వాయువులకై జరిపిన త్రవ్వకము ఏమంత సంతృప్తికరంగా లేదనికూడా ఆయన తెలిపారు.

గుజరాత్ మూడెగమల ప్రాంతములో ఇంకా డ్రిల్లింగ్ సాగుతున్నదట. కొన్ని బావుల్లో మూడు పడింది. బరోడావద్ద కొత్తగా మరో మూడు గని ప్రాంతాన్ని కనుగొన్నారు. తొగ్గుగమలున్నట్లుకూడా కైటపడినట్లు శ్రీ మాలవీయ వెల్లడించారు.

హిమాలయాల్లో భూగర్భ తత్వ పరిశోధనలద్వారా అక్కడ దొరికే ఖనిజాలు ఇతర వస్తువులను సాధించడానికి సత్వరం పూనుకోవలసి ఉన్నదనికూడా శ్రీ మాలవీయ అన్నారు ఖనిజాలు మున్నగునవి ఎగుమతి చేయడముద్వారా ఎక్కువ విదేశమారక ద్రవ్యాన్ని సాధించవచ్చుననికూడా ఆయన అన్నారు.

మాజీ ఫ్రెంచి స్థావరాల్లోని ఫ్రెంచి వారు

పౌరవ్యవస్థాన్ని గురించి గెజెటు ప్రకటన

పుదుచ్చేరి, జన 7

పుదుచ్చేరి, కరైకాల్, మాహే, యానాంలలో జన్మించిన ఫ్రెంచివారు ఆ ప్రాంతాల్లోగాని భారతదేశంలో ఇతర ప్రాంతాల్లోగాని స్వయముగా నిజాత మేర్పరచుకొని 1962 ఆగస్టు 16 వ ఉన్నవారూ తమ ఫ్రెంచి పౌరవ్యవస్థాన్ని కోల్పోయినట్లేనని ఫ్రెంచి ప్రభుత్వం వేడ్రూ గెజెట్టు ప్రకటనలో తెలిపింది. వీరంతా భారత పౌరులవుతారు.

1962 డిసెంబరు 20 నాటి అసాధారణ గెజెటు ప్రకటనలో యీ వివరమణ ఉంది.

అయితే తాము ఫ్రెంచి పౌరవ్యత్వము వదులుకోదలచడంలేదని 1963 ఫిబ్రవరి 15 లోగా నిర్దిష్టమైన ఫ్రెంచి అధికారులకు ప్రానియిచ్చే హక్కు విషయం పరిగణించబడుతుంది. మైనర్లు వారికి 18 సంవత్సరాల వయస్సువచ్చిన తర్వాత 6 నెలలలోగా తమ పౌరవ్యవస్థాన్ని గురించి నిర్ణయం తీసుకొని తెలుపాలి.

రాష్ట్రపతి పాట్నా రాక

డా॥ రాజేంద్ర ప్రసాద్‌ను కలిసి పరామర్శ

పాట్నా, జనవరి 7

రాష్ట్రపతి డా॥ రాధాకృష్ణన్ నేడు ప్రత్యేక విమానంలో మద్రాసునుండి పాట్నాచేరారు. రాష్ట్రపతి పదవి స్వీకరించిన పిమ్మట డా॥ రాధాకృష్ణన్ పాట్నాకావడం ఇదే ప్రథమం.

రాష్ట్రపతి విమానంనుండి దిగగానే బిహార్ గవర్నర్ శ్రీ అనంతశయన మయ్యంగార్ స్వాగతంచెప్పి పుష్పగుచ్ఛం చేశారు కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి శ్రీ సత్యనారాయణసిన్హా, ముఖ్యమంత్రి శ్రీ బినోదానంద ఝా కూడా స్వాగతం తెలిపి పూలమాలలు వేశారు.

అవాంతర పరిస్థితిదృష్ట్యా రాష్ట్రపతి సూదవపై గౌరవ సైనిక వందన కార్యక్రమం జరుపబడలేదు.

విమానాశ్రయం నుండి రాష్ట్రపతి నేరుగా సదాఖత్ ఆశ్రమానికి వెళ్ళి డా॥ రాజేంద్రప్రసాద్‌ను పరామర్శించారు.

ప్రతి మండలానికి 200 మంది శాంతిసేన

విజయవాడ కాంగ్రెస్ తీర్మానం

విజయవాడ, జన 7

గత మంగళవారం సాయంత్రము విజయవాడ పట్టణ కాంగ్రెసు కమిటి కార్యవర్గ సమావేశమునకు శ్రీ మరువీళ్ళచిట్టి అధ్యక్షత వహించారు.

తీర్మానము:- 1963 సం॥ జనవరి నెల 26వ తేదీ భారత రిపబ్లిక్ దినోత్సవ వేడుకలు నిరాడంబరముగాను మిత వ్యయములతోను పట్టణములోని అన్ని మండల కాంగ్రెసు సంఘములు నిర్వహించవలసినదనియు- అంతకు పూర్వమే, ప్రతి మండలము అధనము రెండు వందల మంది శాంతి సైన్యమును సమకూర్చుటకు మండల సంఘములు తెలియపర్చినందుకు యీ సమావేశమువారు హృదయపూర్వకముగా అట్టి సంఘములకు తగు సహకారమివ్వబడుననియు ఆ తేదీన వాడ వాడలయందు భారత భూమిపై చైనా గావించిన దురాక్రమణను గుంటి పక్షులకు విపులముగా ప్రచార మొనర్పవలయుననియు బంగారు బాండ్లు దేశ రక్షణకు విరాళములు విరివిగా యివ్వవలసినదిగా ప్రబోధించుటకు ఏకగ్రీవముగా తీర్మానించడమైనది.

(స్వ. వి)

తెలంగాణలో 900 గ్రామాలకు విద్యుత్తు

ఆంధ్రప్రదేశ్ ఏర్పడిన పిమ్మట ఇప్పటిదాకా విద్యుద్విస్తరణకయి 50 కోట్ల వ్యయం

నల్గొండ, జన 7

విద్యుచ్ఛక్తి పథకాల విస్తరణ మూడో ప్రణాళికలో 68 కోటు ఖర్చుపెట్టబడుతున్నాయనీ వీనిలో 9 కోట్లు గ్రామీణ వైద్యుతీకరణకు వినియోగమౌతున్నాయనీ రాష్ట్ర మంత్రి శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి ప్రకటించారు.

తిప్పర్తిలో విద్యుచ్ఛక్తి పాలోత్సవానికి ఆయన విచ్చేసిన సందర్భముగా 4 వ తేదీన బహిరంగసభ జరిగింది జిల్లాకాంగ్రెసు కోశాధికారి శ్రీ ఎం. లక్ష్మీనరసింహారావు స్వాగతమిచ్చారు. జిల్లా పరిషత్తు అధ్యక్షుడు శ్రీ జి. ఎస్. రెడ్డి అధ్యక్షత వహించారు.

ఆంధ్రప్రదేశ్ ఏర్పాటైన నాటి నుండి యిప్పటికి విద్యుచ్ఛక్తి పథకాలకై 50 కోట్లు ఖర్చుచేయబడ్డాయనీ పదిశాతము గ్రామాలకు విద్యుచ్ఛక్తి అందజేయబడిందనీ శ్రీ ఎ. సి. తెలిపారు. ఒకేసారి అన్ని గ్రామాలకు విద్యుచ్ఛక్తి ఇవ్వడము సాధ్యపడదు. తెలంగాణలో 900 గ్రామాలకు విద్యుచ్ఛక్తి వస్తయి జరిగింది. విద్యుచ్ఛక్తిని అభివృద్ధిగా వాడవలసిందిగా శ్రీ ఎ. సి. విజ్ఞప్తి చేశారు.

చైనా మన ప్రగతిపట్ల కళ్లుకుట్టి దురాక్రమణకు పూనుకున్నదనీ యీ దండయాత్రవల్ల దేశమంతా సమైక్యమైందనీ రక్షణ నిధికి విరివిగా విరాళాలిచ్చి, అభివృద్ధి సాధించాల్సిందిగా ఆయన కోరారు.

నల్గొండ జిల్లాలో 7 లక్షలు వసూలు

జిల్లా కలెక్టర్ అల్లాయార్ ఖాన్ మాట్లాడుతూ జాతీయ రక్షణ నిధికి జిల్లా ప్రజలు ఉదారంగా విరాళాలిస్తున్నారనీ యిప్పటికి 7 లక్షలు వసూలైందనీ ప్రకటించారు.

జిల్లా కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ కె. రామకృష్ణారెడ్డి, శ్రీ కె. పెద వెంకట్రామారావు, శ్రీ ఆర్. రాజేశ్వర్రావు, శ్రీ కె. చినవెంకట్రామారావులుకూడా ప్రసంగించారు.

మంత్రి శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డికి రు 8303 లు రక్షణనిధిగా సమర్పించబడ్డాయి. ముషాంపల్లిగ్రామమునుండి రు 1250, మాధారం నుండి రు 700, జంగంరెడ్డిగూడాలో రు 490 లు వసూలైనవి.

జనవరి 12 న అలిసబ్రి ఢిల్లీ రాక

న్యూఢిల్లీ, జనవరి 7

ఐక్యఅరబ్ రిపబ్లిక్ కౌన్సిల్ అధ్యక్షుడు అలిసబ్రి జనవరి 12 వ తేదీన ఢిల్లీకి వస్తారు. అప్పటివరకు సిలోన్ ప్రధానమంత్రి శ్రీమతి సిరిమావో బండారునాయకే ఢిల్లీకివచ్చి ప్రధాని నెహ్రూను కలుసుకొని కొలంబోలో సమావేశమైన ఆరు రాజ్యాలు ఇండియా-చైనా సరిహద్దు వివాద పరిష్కారానికి రూపొందించిన ప్రతిపాదనల నివేదిస్తారు. అలిసబ్రి గూడా సిరిమావో ప్రధానితో నెహ్రూతో అలీపే చర్చలలో పాల్గొంటారు. వీరు రెండు రోజులు ఢిల్లీలో ఉండి కైరోకు జనవరి 14 న బయలుదేరుతారు.

శ్రీమతి బండారునాయకే జనవరి 10వ తేదీ సాయంత్రము ఢిల్లీ చేరుకొని జనవరి 16వరకు అక్కడ ఉంటుంది.

కొలంబో రాజ్యాల ప్రతిపాదనలు

సమావేశమైన ఆరు ఆఫ్రికా ఆసియా రాజ్యాలు చేసిన ప్రతిపాదనలు తమ ప్రభుత్వము సాభిప్రాయముగా అంగీకరించిందని చైనా నేడు ప్రకటించింది.

చైనా నాయకులు మరియు కొలంబో సమావేశ రాజ్యాల ప్రతినిధుల మధ్య జరిగిన సంప్రదింపులపై విడుదల చేయబడిన అధికార ప్రకటనలో కొలంబో రాజ్యాల ప్రతిపాదనలు ప్రస్తుతానికి వెల్లడి చేయబడలేదని తెలుపబడినది.

కొలంబో రాజ్యాల ప్రతిపాదనలు సరిహద్దు వివాద పరిష్కారానికై సంప్రదింపులు ప్రారంభించడానికి ఉపకరింపగలవని పెకింగ్ ప్రభుత్వం భావిస్తున్నదని చైనా ఏకపక్షంగా పోరాట విరమణను చేసి తన సైన్యాల ఉపసంహరించుకొంటుండటంవల్ల సరిహద్దు వివాద పరిష్కారానికి వాస్తవంగా చైనా అభిలషిస్తున్నదని శ్రీమతి సిరిమావో భావిస్తున్నదని తెలియబడింది.

చౌఎన్ లై ఆరు తటస్థదేశాలు ఈ సమస్యా పరిష్కారానికయి దోహదం ఇవ్వవూనుకొనందుకు వానిని అభినందించాడని తెలుపబడింది. శ్రీమతి బండారునాయకే ఢిల్లీ వెళ్ళి ప్రధాని నెహ్రూతో తమ ప్రతిపాదనల నర్పించి భారతప్రభుత్వఅభిప్రాయాల ఆరు తటస్థ రాజ్యాలకు తెలిపేవరకు చైనా ఈ ప్రతిపాదనపై తన అభిప్రాయాల ప్రకటించబోదు.

మూడేళ్ళ బాలుడు మంటలకు ఆహుతి

హైదరాబాద్, జనవరి 7

కిష్టాపురం గ్రామములో గత శనివారము అగ్నిప్రమాదమువల్ల 26 గుడిసెలు తగులబడినవి. మూడు సంవత్సరాల పిల్లవాడు మంటలలో చిక్కుకొని చనిపోయాడు. 5 వెయ్యి ఆస్తి నష్టము కలిగింది.

జనవరి 17న కేంద్ర ప్రభుత్వ సెలవు దినం

న్యూఢిల్లీ, జనవరి 7

స్వామి వివేకానంద శతజయంత్యుత్సవాల సందర్భముగా జనవరి 17వ తేదీన కేంద్ర ప్రభుత్వ కార్యాలయాలన్నీ మూసివేయబడుతాయి.

మద్రాస్ రాష్ట్రంలో 7 నూలు మిల్లులు

న్యూఢిల్లీ, జనవరి 7

మద్రాస్ రాష్ట్రంలోని వివిధ జిల్లాలలో ఏడు స్పిన్నింగ్ మిల్లుల ఏర్పాటుకు కేంద్ర ప్రభుత్వం లైసెన్సులు జారీ చేసింది. ప్రతి మిల్లులో 12 వేల కదురుంటాయి. ఇందులో కొన్ని మిల్లులు సహకార ప్రాతిపదికపై ఏర్పాటు చేయబడుతవి.

రాష్ట్రంలో 43 అదనపు పారిశ్రామిక క్షేత్రాలు

రూ. 310 లక్షల అంచనా ఖర్చుతో 3వ ప్రణాళికా కాలంలో నెలకొల్పే సూచన

హైదరాబాదు, జనవరి 7

తృతీయ పంచవర్ష ప్రణాళికాకాలములో రూ. 310 లక్షలు అంచనా ఖర్చుతో 43 అదనపు పారిశ్రామిక క్షేత్రాలు రాష్ట్రములో నెలకొల్పుటకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము నిశ్చయించింది. ప్రణాళిక నిమిత్తము జరిగిన సాధారణ కేటాయింపుల నుంచి రూ. 220 లక్షలు తెలంగాణాలోని మిగులు నిధుల నుంచి రూ. 90 లక్షలు.

ఈ అదనపు పారిశ్రామిక క్షేత్రాలకొరకు వినియోగించబడతాయని రాష్ట్ర మధ్యతరహా లఘుపరిశ్రమల శాఖల మంత్రి డా॥ ఎం. ఎస్. లక్ష్మీనర్సయ్య నేడు యిక్కడ పత్రికావిలేఖరులకు తెలియజేశారు.

రాష్ట్ర ప్రభుత్వము నెలకొల్పనుంకల్పించిన 48 పారిశ్రామిక క్షేత్రాలలో 10 సాంప్రదాయ పద్ధతికి చెందినవి, 18 గ్రామీణ పారిశ్రామిక వాడలు, 18 సహాయకా ప్రయివేట్ పారిశ్రామిక క్షేత్రాలు, 1 సహకార పారిశ్రామిక క్షేత్రము చేరివున్నవన్నారాయన.

11 సాంప్రదాయ పద్ధతికి చెందిన పారిశ్రామిక క్షేత్రాలు, 11 సహాయకా పారిశ్రామిక క్షేత్రాల నిర్మాణానికి సంబంధించిన పని యిదివరకే ప్రారంభించబడిందని రాష్ట్ర మంత్రి డా॥ ఎం. ఎస్. లక్ష్మీనర్సయ్య చెప్పారు. రాష్ట్రములో యిప్పుడు 7 సాంప్రదాయ పద్ధతికిచెందిన పారిశ్రామిక క్షేత్రాలు వున్నాయనీ యీ తరగతికి చెందిన మరొక పారిశ్రామిక క్షేత్రం నిర్మించే పని పూర్తిదశకు చేరుకున్నదని అతి త్వరలోనే పనిచేయ ప్రారంభిస్తుందని అన్నారాయన.

వైజాగ్ ఫెర్టిలైజర్ ఫ్యాక్టరీ

విశాఖ పట్నంలోని ఫెర్టిలైజర్ ఫ్యాక్టరీ 1966 లో ఎరువులుత్పత్తి చేయటం ప్రారంభిస్తుందని కొడాడా ఫ్యాక్టరీకి సంబంధించిన కాకలాపాలు చురుకుగా సాగుతున్నాయని రాష్ట్ర లఘు పరిశ్రమల మంత్రి చెప్పారు.

బోధన్ కాగితాల మిల్లు

బోధన్‌లోని కాగితాలమిల్లు నెలకొల్పే విషయాన్ని ఆయన ప్రస్తావించి చెరుకు పిప్పితో వంద టన్నులు ఉత్పత్తి చేసే శక్తిగల కాగితాల మిల్లు నెలకొల్పుటకై శ్రీ హనుమంతరావు పెట్టిన దరఖాస్తును కేంద్ర ప్రభుత్వానికి సిఫార్సు చేయటం జరిగిందని యీ పరిశ్రమకు కావలసిన చెరుకు పిప్పిని (ముడి పదార్థం) సరఫరా చేయుటకు నిజాం సుగర్ ఫ్యాక్టరీ అధికారులు అంగీకరించారని రాష్ట్ర మంత్రి డా॥ ఎం. ఎస్. లక్ష్మీ నర్సయ్య వివరించారు.

దర్శించండి:

అఖిల భారత పారిశ్రామిక ప్రదర్శనము

జనవరి 1 నుండి ఫిబ్రవరి 10 వరకు

ఎగ్జిబిషన్ సమయములో కంసాలి, వడ్రంగము, లెదర్ పని, మృణ్మయ పాత్రలు, రతన్

కాంగ్రెస్ సంస్థాగత ఎన్నికలు

గ్రామ పంచాయతీల స్థాయిలో ఉంటాయని శ్రీ చొక్కారావు సూచన

(మా.వి.)

నిజామాబాదు, జన 7

నిన్న ఆర్మూర్‌లో జరిగిన తాలూకా కాంగ్రెసు కార్యకర్తల సమావేశానికి రాష్ట్ర భవనాలు కమ్యూనికేషన్ల శాఖమంత్రి శ్రీ మీర్ అహ్మద్ అలీ ఖాన్, ప్రదేశ్ కాంగ్రెసు కార్యదర్శి శ్రీ జె. చొక్కారావు ప్రభృతులు హాజరయినారు. తాలూకా కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ నిమ్మారెడ్డి ముఖ్య అతిథులకు స్వాగతంచెప్పి యిక్కడ రక్షణ నిధికి ఒకలక్ష రూపాయలువిరాళం సేకరించుటకయి కృషి జరుగుతోందన్నారు. ప్రదేశ్ కాంగ్రెసు కార్యదర్శి శ్రీ చొక్కారావు తమ ప్రసంగంలో చైనా దురాక్రమణవల్ల దేశంలో యేర్పడ్డ అవాంతర పరిస్థితులను సద్దుబాటుచేయుటకయి ప్రభుత్వ స్థాయిలో జరుగుచున్న కృషికి ప్రజల పూర్తి సహాయ సహకారములు లభించేటట్లు చూడవలసిందని కార్యకర్తలకు విజ్ఞప్తి చేశారు.

కాంగ్రెసు సంస్థకు సంబంధించిన యెన్నికలిక ముందు పంచాయతీల స్థాయిలో జరుగుతాయని ఆయన చెప్పారు. నిజామాబాదు జిల్లా పరిషత్తు అధ్యక్షులు హనుమంతరెడ్డి స్థానిక మున్సిపల్ వైస్ చైర్మన్ మొదలైన వారు సమావేశానికి హాజరయిన ప్రముఖులలో కలరు.

6615 గ్రాముల బంగారం ప్రధానికి సమర్పణ

అలహాబాద్, జన 7

నిన్న సాయంత్రం సోర్దాన్ జిల్లా కాంగ్రెసు కమిటీ ఆధ్వర్యాన జరిగిన బహిరంగ సభలో యు.పి. ఉపముఖ్యమంత్రి శ్రీ హెచ్. ఎన్. బహుగుణ ప్రధాని శ్రీ నెహ్రూకు 6615 గ్రాముల బంగారాన్ని అందజేశారు.

ఈ బంగారాన్ని జిల్లాలోని వంద గ్రామాల నుండి కాంగ్రెసు కార్యకర్తలు సేకరించారు.

ఈబంగారం కాక 1500 రూపాయలకుచెక్కుకూడ ప్రధానికి నెహ్రూకు సమర్పించబడింది. ఇదే సభలో దేశేత కార్మికులు రు. 1 1లు ప్రధానికి అందజేశారు.

యుద్ధకృషికి తోడ్పడే సాహిత్యం

తెలుగు రచయితలు సృష్టించాలని కేంద్ర సమాచార మంత్రి సలహా

రాజమండ్రి, జనవరి 7

ప్రస్తుత క్లిష్టపరిస్థితిలో మనజాతిలో ఉత్సాహాన్ని ఉద్రేకాన్ని ఉద్దీపింపచేయగల రచనల తెలుగు రచయితలు సృష్టించాలని కేంద్రసమాచార బ్రాడ్‌కాస్టింగ్ శాఖ మంత్రి డాక్టర్ బి. గోపాలరెడ్డి నిన్న కోరారు.

రెండవ అఖిల భారత తెలుగు రచయితల మహాసభ తుదిరోజు సమావేశములో ప్రసంగిస్తూ డాక్టర్ రెడ్డిపై పలహా ఇచ్చారు. పంజాబ్ మరాఠీ హిందీ బెంగాలీ రచయితలు కవులు యుద్ధకృషికి తోడ్పడే సాహిత్యాన్ని సృష్టించి తోడ్పడుతున్నారని వీరు చెప్పారు.

హైదరాబాద్ పిలుపు

కవిరాజ్ పండిట్ దుర్గాదత్త శర్మ వైద్య జ్యోతిష్యుని

సంప్రదించండి:

గుండెజబ్బు, నరముల బలహీనత, అజీర్ణవ్యాధులు, నెత్తురు చెడిపోవుట, మతిభ్రమ, హిస్టీరియా, మధుమేహము, లుకోడర్మా, బోదకాళ్ళు, భగందరవ్యాధి, ఉబ్బసము, మూలవ్యాధి, సివన్ మొదలగు దీర్ఘవ్యాధుల నిర్మూలనకు-

హైదరాబాదు నందు ప్రతి నెల 11 తేది.

ఉ॥ 10 నుండి సా॥ 4-00 వరకు.

తాజ్‌మహల్ హోటల్, కింగ్‌కోఠిరోడ్. (ఫోన్: 3840)

పై సమయముల గమనించి వారి సలహా పొందండి.

నిర్ణీతశాలం తప్పకుండుటకు వీరు విమానములో ప్రయాణము చేయుదురు.

NAVARATNA KALPA Pharmacy, Jullundur City (India)

"భూవర నాకుం జూడంగా విష్ణుఁడు దేవ మట్లు గావున నతనిన్ భావించుటెల్ల వారికిఁ గావించును మోక్షమయ సుఖము లెన్నింటన్."

—భారతము (శాంతి)

గోలకొండపత్రిక

ఫోన్ నెం. 35280

8 జనవరి 1963

మంగళవారము

కందుకూరి వీరేశలింగము

—(0)—

నిన్న సాయంకాలము ఆంధ్రప్రదేశ్ వీరేశలింగ స్మారక సమితి ఆధ్వర్యాన హైదరాబాదు నగరములోని రవీంద్రభారతిలో ఉత్సవాలు జరిగినవి. ప్రధాన న్యాయమంత్రి అధ్యక్షత వహించిన యీ ఉత్సవాలను ఆంధ్రప్రదేశ్ గవర్నర్ గారు ప్రారంభించినారు. గడచిన సంవత్సరము ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము నవ్యాంధ్ర నిర్మాతలలో ప్రప్రథముడని చెప్పదగిన వీరేశలింగము స్మారకోత్సవాలనురాష్ట్ర మంతటను జరిపించు నిమిత్తము యీ సమితిని యేర్పాటుచేసి యుండినది. ఈ విధమైన స్మారకోత్సవాలు యీ సమితిఆధ్వర్యాన యీ సంవత్సరము రాష్ట్రమందలి ముఖ్యపట్టణాలన్నింటిలోను జరుగగలవని విశ్వసించుచున్నాము. కేంద్ర ప్రభుత్వము యీ సందర్భమున ప్రత్యేకమైన తపాలా బిళ్ళలను జారీచేయుటకును, ఒకడాక్యుమెంటరీ ఫిల్మును నిర్మించుటకును నిశ్చయించినదని తెలిసికొనుటకు మేము మిక్కిలి సంతోషించుచున్నాము.

గడచిన శతాబ్దమున మనదేశములో వివిధ రాష్ట్రములందు నవభారత నిర్మాణ బాధ్యతలను నిర్వహించిన మహనీయులెందరో ఉద్భవించి అస్తమించినారు. మహాపురుషులు అన్ని రంగాలలోను గోచరించుచున్నారు. వీరిలో వీరేశలింగము విశిష్టమైన వ్యక్తి; వీరేశలింగము రాజా రామమోహన్ రాయ్ శ్రేణికి చెందినవాడని నిస్సందేహముగా చెప్పవచ్చును. తన పరిసర పరిస్థితులను అవలోకించి, దేశాభివృద్ధిని దృష్టిలో నుంచుకొని, సమాజమును తగు రీతిగా సంస్కరించ వలెననుద్దేశ్యముతో వీరేశలింగముపురోగమించినాడు. సమాజము నేగాక సాహిత్యమును గూడ సంస్కరించి కాలానుగుణ్యమైన నూతన ప్రక్రియలను ప్రవేశపెట్టుటకు ఆయనకృషిగావించినాడు. ఈలక్ష్య సాధనలోను, యీకృషిలోను వీరేశలింగము కృతార్థుడైనాడని ఆయన జీవితచరిత్ర నిరూపించుచున్నది. ఆంధ్ర దేశములో సంఘసంస్కరణగావించి ఆంధ్రభాషలో క్రొత్త జీవమును తీసికొని వచ్చుటకు తన జీవితము సమస్తమును అర్పణము గావించిన వీరేశలింగము ఆంధ్రదేశ చరిత్రలో అద్వితీయమైన వ్యక్తి; భారత మహాపురుషులలో విశిష్టమైన వ్యక్తి; తెలుగు సీమలో చరిత్ర నిర్మాణము గావించిన మహావ్యక్తి.

ప్రపంచములో మహాపురుషులందరివలెనే ఆయన మిక్కిలి బీదకుటుంబములో జన్మించి స్వయంకృషితో అత్యున్నతమైన స్థానము నాక్రమించినాడు. సమకాలికుల నిందలకు, విమర్శలకు గురియై జీవితములో యెన్నియో కష్టనష్టాలను ఆయన యెదుర్కొన వలసివచ్చినది. ఒకవైపున బీదరికముతో పోరాటము జరుపుచు, మరొకవైపున అసాంఘిక శక్తులు కల్పించిన ప్రతిబంధకాలను అధిగమించుచు, కఠోరమైన జీవిత యాత్రను సాగించి లక్ష్యసిద్ధిని పొందిన మహానుభావుడు వీరేశలింగము. దక్షిణదేశ విద్యాసాగరుడని ప్రఖ్యాతిగాంచిన వీరేశలింగము, విద్యాసాగరునివలెనే సంస్కరణ వివాహఉద్యమానికి, సమాజములో అనాథలను సనాథనలను గావించు ఉద్యమానికి కంకణము గట్టుకొని ఆంధ్ర సమాజములో అపూర్వమైన పరివర్తనను తీసికొని వచ్చినాడు. స్వర్గీయ సరోజినీదేవి వివాహముగూడ వీరేశలింగము అధ్వర్యమున జరిగిన సంగతి చాలమందికి తెలిసియుండకపోవచ్చును.

ఒకవైపున తీవ్ర సంఘసంస్కరణ ఉద్యమములో మునిగియున్నప్పటికిని ఆయన గావించిన సారస్వత వ్యవసాయము సాటిలేనిది; చరిత్రాత్మకమైనది. వచనమునందేగాక కవిత్వము నందుగూడ సరళమైన శైలిలో గ్రంథరచన గావించిన గద్యతిక్కన వీరేశలింగము. సమకాలికులైన పండితులతో ఆయన గావించిన యుద్ధాలు, వానిలో ఆయన పొందిన విజయాలు అపూర్వమైనవి. పద్యకావ్యము, గద్యకావ్యము, నవల, దేశచరిత్ర, శాస్త్రగ్రంథము, జీవితచరిత్ర, స్వీయచరిత్ర, కవుల చరిత్ర, స్వతంత్ర నాటకము, అనువాద నాటకము, ప్రహసనము, పత్రికా నిర్వహణ మొదలైన అనేక వాఙ్మయవీధులలో విహరించి మార్గదర్శకుడై ఆంధ్ర వాఙ్మయములో క్రొత్త బాటలను కల్పించి శతాధిక గ్రంథకర్తయైన వీరేశలింగము ఆంధ్రసాహితీ పునరుద్ధరణప్రభావుడనుటనిస్సందేహము. ఆంధ్రావని యేకకంఠముగా ఆయనకు జోహారు లర్పించుచున్నది.

మొక్కలకు చికిత్స

మాస్కో, జనవరి 7

అడొక చిన్న సెమీకండక్టర్ థర్మామీటర్ దానిని ఏ మొక్కమీద పుచినా ఆ మొక్క తాపక్రమం యెలాగుందో తెలిసిపోతుంది థర్మామీటర్ ఆ చుట్టుపట్లఉన్న గాలితాపక్రమాన్నికూడా తెలియజేస్తుంది. ఈ రెండు తాపక్రమాలనూ పోల్చిచూచి వృక్షవిజ్ఞాన శాస్త్రవేత్త తన "రోగి"కి యెలాంటి చికిత్స చేయాలో నిర్ణయించుకొంటాడు.

ధాన్యపు గిడ్డంగులలోని ధాన్యం తాపక్రమాన్ని కొలవటానికి కూడా ఒక థర్మామీటర్ వున్నది. మూడు మీటర్ల యెత్తువరకు వుండే ధాన్యపు కుప్పల తాపక్రమాన్ని యీ థర్మామీటర్ కొలవగలదు.

కావలి కాలేజీలో లైబ్రరి

గుజరాత్ గవర్నర్ ప్రారంభోత్సవం

కావలి, జనవరి 7

కావలి కాలేజీలో ఒక గ్రంథాలయానికి గుజరాత్ గవర్నర్ మెహాదీ నవాజ్‌జంగ్ నిన్న ప్రారంభోత్సవము జరిపారు. కాలేజి మాజీ ప్రిన్సిపాల్ టాంపో పేరిట యీ గ్రంథాలయము యేర్పాటు చేయబడినది.

మిస్టర్ టాంపో చిత్రాన్ని మాజీ మంత్రి శ్రీ పి. తిమ్మారెడ్డి ఆవిష్కరించారు.

భారత తటస్థనీతి విజయం

లేకుంటే చైనాతో పోరు ప్రపంచయుద్ధంగా పరిణమించేదని శ్రీమతి ఇందిరాగాంధి

అలహాబాద్, జనవరి 7

భారత ప్రభుత్వ తటస్థ విధానము గొప్ప విజయం పొందిందని శ్రీమతి ఇందిరా గాంధి నిన్నయిక్కడొకబహిరంగ సభలో ప్రసంగిస్తూ అన్నారు.

ఉభయ కూటములనుండి ఇండియా సహాయం పొందగలగడమే యీ తటస్థనీతి విజయానికి నిదర్శనమని కూడా ఆమె తెలిపారు. ఇండియా నేడో ఒక కూటమిలోనే చేరి ఉన్నట్లయితే ఇండియా - చైనా సరిహద్దు వివాదము ప్రపంచ యుద్ధంగా పరిణమించేదేనని కూడా ఆమె పేర్కొన్నారు.

ఇండియా తటస్థనీతిని ఉభయకూటములవారూ ప్రశంసిస్తున్నారనీ యీ తటస్థ నీతి ఇండియాకేకాదు యావత్తు ప్రపంచానికి ప్రయోజనకరమనీ శ్రీమతి ఇందిరా గాంధి వివరించారు.

నవీనాయుధాలు సంపాదించుకొని మన సైనికులకు ఇవ్వడానికై ఉదారంగా విరాళాలివ్వాలిందిగా ఆమె విజ్ఞప్తి చేశారు.

మంత్రి శ్రీ అలపాటిచే భద్రాద్రి రామాలయ సందర్శన

భద్రాచలం, జన 7

మున్సిపల్ వ్యవహారాల మంత్రి శ్రీ అలపాటి వెంకట్రామయ్య నిన్న భద్రాచలం శ్రీ రామదేవాలయాన్ని సందర్శించారు.

శ్రీ వెంకట్రామయ్య స్థానికాధికారులతోను ఇతరులతోను చర్చలు జరిపారు. ఆయన బాటర్ వర్క్సును, కల్యాణ మండపాన్ని, శిల్పినగర్‌ను సందర్శించారు కూడా.

కాంగ్రెసు కార్యకర్తల సమావేశంలో ప్రసంగిస్తూ శ్రీ అలపాటి వెంకట్రామయ్య దురాక్రమణదారును తొలగద్రోయడానికి ప్రధాని నెహ్రూ విధానాన్ని బలపరచవలసిందిగా ఉద్బోధించారు.

శ్రీ వెంకట్రామయ్య వెంట యీ పర్యటనలో శ్రీమతి లక్ష్మీకాంతమ్మ (ఎం. పి), జిల్లా పరిషత్తు అధ్యక్షుడు శ్రీ జలగం వెంగళరావు, డి. సి. సి. అధ్యక్షుడు శ్రీ కీలం సిద్ధారెడ్డి కూడా ఉన్నారు.

భారీ విద్యుత్ పరికరాల కర్మాగార విస్తరణ

న్యూఢిల్లీ, జనవరి 7

భారతదేశంలోని భారీ విద్యుత్ పరికరాల కర్మాగార విస్తరణ కొరకు రాలో వాల్టగ్ ఉక్కు కర్మాగార స్థాపనలో అమెరికా సహాయాన్ని కోరి కేంద్ర ఉక్కు భారీ పరిశ్రమల మంత్రితో యు. ఎస్. అంతర్జాతీయ సహకార సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ డేవిడ్ ఇబెల్ చర్చించారు.

ఎయిడెడ్, ప్రాథమిక పాఠశాలల అధిపతుల సమావేశం

హైదరాబాద్, జనవరి 7

ఈనెల 16, 17 తేదీలలో రామకోట్‌లోని సరోజినీ దేవి హాలులో తెలంగాణా ప్రాంతములోని ఎయిడెడు మరియు ప్రయివేటు పాఠశాలల అధిపతుల సమావేశము జరుగుతుంది.

ఈ సమావేశాన్ని రాష్ట్ర విద్యామంత్రి శ్రీ పి. వి. జి. రాజు ప్రారంభిస్తారు. దీనికి డాక్టర్ జి. యస్. మేల్కోటే అధ్యక్షత వహిస్తారు. హైదరాబాద్ పబ్లిక్ స్కూలు ప్రిన్సిపాల్ కుడువల్లి జాకబ్ విద్యాశాఖ కార్యదర్శి ఎల్. ఎస్. గుప్త ప్రసంగిస్తారు.

జోగిపేటలో 12 మందికి గాయాలు

బండ్ల పశువులు బెదిరిన ఫలితం

జోగిపేట, జన 7

ఇటీవల స్థానిక అంగడిబజారులోని కమీషన్ దుకాణాలకు సరుకు చేరవేసిన బండ్లపశువులు బెదురుట వలన 12 మంది గాయపడినారు. 60 ఏండ్ల వృద్ధుడు గుండయ్య అనుజానికి బలమయిన గాయాలుతగిలి మృతిచెందాడు. అతనికి నలభయిలో చికిత్స జరగనందున మరణించినట్లు తెలుస్తున్నది. జోగిపేటలోని ప్రభుత్వ వైద్యశాల డాక్టర్ ఆ సమయములో డిరిలో లేనందున ప్రమాదానికి గురిఅయిన వృద్ధుడు అనువుల కోలుపోయాడని భావించబడుతున్నది. పట్టణములోని ప్రభుత్వ శాలలోని వైద్య సిబ్బంది రోగులనుసరిగా చూచుటలేదన్న అభిప్రాయముతో పట్టణ పౌరులు తమ వైద్యఅవసరాల నిమిత్తం ప్రయివేటు డాక్టర్‌లను ఆశ్రయించవలసి జరుగుచున్నది. (మా.వి)

రివెన్యూ మంత్రికి 2.10 లక్షల నిధి సమర్పణ

మెదక్ జిల్లా పర్యటనలో భూరి వితరణ

హైదరాబాదు, జన 7

రాష్ట్ర రివెన్యూ మంత్రి శ్రీ ఎస్. రామచంద్రారెడ్డి రక్షణనిధి సేకరణ నిమిత్తం యిటీవల మెదక్ జిల్లాలో 2 రోజులపాటు నిర్విరామంగా పర్యటించారు. ఈ పర్యటనలో రివెన్యూ మంత్రి వెంటవున్న ప్రముఖులలో మెదక్ కలెక్టర్ శ్రీ పి. ఎస్. శాస్త్రి, మెదక్ డి.సి.సి. అధ్యక్షులు శ్రీలక్ష్మారెడ్డి, జిల్లా పరిషత్తు అధ్యక్షులు శ్రీ బాగారెడ్డి, శ్రీ రామచంద్రారెడ్డి ఎం.ఎల్.ఏ. మొదలయినవారు కలరు. రివెన్యూ మంత్రి శ్రీ రామచంద్రారెడ్డి తమ పర్యటనలో తొగరపల్లి, సదాశివపేట, సంగారెడ్డి, జోగిపేట, మెదక్, నర్సాపూర్ ప్రాంతాలను సందర్శించి అయా తావులందు జరిగిన సభలలో ప్రసంగించారు. మెదక్ జిల్లాలో రక్షణ నిధికి రు. 2.10లక్షలు వసూలయినది. రక్షణనిధి సేకరణవిషయములో జిల్లాకు నిర్ణయించిన విరాళం కోటా పూర్తి చేయటము జరుగుచున్నది.

రాష్ట్ర మంత్రి శ్రీ ఎస్. రామచంద్రారెడ్డికి యీ నెల 2న తొగరపల్లిలో స్థానికులు ఘనముగా స్వాగతమిచ్చారు. అక్కడ జరిగిన బహిరంగ సభలో ఆయన ప్రసంగించారు. తొగరపల్లి సమితి అధ్యక్షులు రక్షణ నిధికి విరాళముగా రూ. 10,781లు నగదు బంగారు బొత్తాములు, 8 బంగారు వుంగరాలు రివెన్యూ మంత్రికి సమర్పించారు.

సదాశివపేటలో రూ. 82 వేలు నగదు 5 బంగారు వుంగరాలు రాష్ట్ర మంత్రికి అందచేయబడ్డాయి. సంగారెడ్డిలో రూ. 18 వేలు నగదు 6వుంగరాలు నిధికి సమర్పించబడ్డాయి జోగిపేటతో యీ నెల 5న జరిగిన బహిరంగసభలో రాష్ట్ర మంత్రి శ్రీ ఎస్. రామచంద్రారెడ్డి ప్రసంగించిన తరువాత రక్షణనిధికి విరాళముగా రు.5వేలు నగదు 6 బంగారు వుంగరాలు ఆయనకు సమర్పించబడ్డాయి. మెదక్ పౌరులు రూ. 58 వేలు రక్షణ నిధికి విరాళ మిచ్చారు రివెన్యూ మంత్రి ధరించిన "వి"బ్యాడ్జిని యిక్కడ జరిగిన సభలో మెదక్ కలెక్టర్ వేలము చేయగా అది రూ 12 వందలు సమకూర్చిపెట్టింది స్థానికయం.పి.స్కూలు నాటక సంఘం తరపున రక్షణ నిధికి రూ. 4800ల విరాళం సమర్పించబడినది.

నర్సాపూర్‌లో రక్షణ నిధికి విరాళముగా రూ. 82 వేల మొత్తము రాష్ట్రమంత్రి శ్రీఎస్ రామచంద్రారెడ్డికి అందచేయబడినది. ఇక్కడ జరిగిన సభలో మంత్రి శ్రీ ఎస్ రామచంద్రారెడ్డికి వేయబడ్డపూలహారాన్ని వేలం వేయగా దానిని స్థానిక మున్సిపల్ వైస్ చైర్మన్ రు. 1116లకుకొన్నారు. జిల్లాలో ఇతర ప్రాంతాలందు జరిగిన సభలలో రాష్ట్రమంత్రి శ్రీఎస్. రామచంద్రారెడ్డికి వేయబడ్డ పూలదండలు వేలంవేయగాఅనిమంచిధరకుఅమ్ముడుపోయినవి. సంగారెడ్డిలో యీనెల 4వ జరిగినబహిరంగసభలో పటంచేరువంచాయతీ సమితికి చెందిన గ్రామాల తరపున రక్షణ నిధికి విరాళముగా రూ. 17,984 లమొత్తము రివెన్యూ మంత్రికి సమర్పించబడినది. శ్రీ వి. రామచంద్రారెడ్డి సభకు అధ్యక్షత వహించారు. రివెన్యూ మంత్రి శ్రీ ఎస్. రామచంద్రారెడ్డి తమ ప్రసంగములో నేటి పరిస్థితుల దృష్ట్యా ప్రతివ్యక్తి కష్టించి పనిచేయాలన్న అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. సభాప్రారంభంలో జిల్లా పెషన్సు జడ్జి శ్రీ ఎస్. వాఫ్సే సూపరింటెండింగ్ యింజనీరు మేజర్ రంగస్వామి, మెదక్ కలెక్టర్ శ్రీ పి. ఎస్. శాస్త్రి ప్రసంగించారు. రాష్ట్ర రివెన్యూ మంత్రికి వేయబడ్డ పూలదండను వేలంవేయగా రూ. 216 లకు శ్రీ సంగయ్య దానిని కొన్నారు. సభలో రక్షణ నిధికి విరాళముగా నగదుతోపాటు 5 బంగారు వుంగరాలు ఒక వెల్లెస్ సమర్పించబడ్డాయి. సంగారెడ్డి తాలూకాలో రక్షణ నిధికి రూ. 59,948ల మొత్తము విరాళం వసూలయినది తొగపల్లిలో మెదక్ జిల్లా పరిషత్తు అధ్యక్షులు శ్రీ బాగారెడ్డి ఎం. ఎల్. ఏ. అధ్యక్షతన జరిగిన సభలో తొగరపల్లి గ్రామస్థులు పరిసర గ్రామాలవారు సంయుక్తంగా రక్షణనిధికి రూ 11 వందల మొత్తం విరాళాన్ని రివెన్యూ మంత్రికి సమర్పించారు. రాష్ట్ర మంత్రి శ్రీ ఎస్. రామచంద్రారెడ్డి ప్రసంగించినతర్వాత మెదక్ జిల్లాకలెక్టరు మాట్లాడుతూ గత40 రోజుల్లో యీ జిల్లాలో ఒక్క పాకెట్టుకూడ అమలుజరుగలేదన్న విషయాన్ని రివెన్యూ మంత్రికితెలిపి మెదక్‌జిల్లా పరిస్థితులనుగమనించి జిల్లావాసులకులాభం చేకూరే నీటివనరుల పథకాలను అమలు పరచవలసిందన్నారు. జిల్లా కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ లక్ష్మారెడ్డి, పి. రామచంద్రారెడ్డి ఎం. ఎల్. ఏ. ప్రభృతులు ప్రసంగించారు. సభాప్రారంభంలో సదాశివపేటసమితిఅధ్యక్షులు శ్రీ జె. రామరెడ్డి రివెన్యూ మంత్రికి స్వాగతం చెప్పారు.

సదాశివపేట సభలో రాష్ట్రమంత్రి శ్రీ ఎస్. రామచంద్రారెడ్డి ప్రసంగించిన మీదట ఆయనకు రూ 80 వేలమ స్థానికులు సదాశివపేట సమితి ప్రజలు సంయుక్తంగా రక్షణనిధికి విరాళంగా సమర్పిస్తూ మవర్ణ విరాళాన్నికూడ అందచేశారు. జిల్లాపరిషత్తు అధ్యక్షులు శ్రీ యం. బాగారెడ్డి, సదాశివపేట సమితి అధ్యక్షులు శ్రీ రామరెడ్డి శ్రీ పి. రామచంద్రారెడ్డి ఎం. ఎల్. ఏ. మెదక్ డి. సి. సి. అధ్యక్షులు శ్రీ లక్ష్మారెడ్డి ప్రభృతులు సభలో పువ్వ్యసించారు.

జంబికుంటలో రక్షణనిధికి రూ 5 వందలు వసూలు

జంబికుంటగ్రామములో మండల కార్యదర్శి శ్రీ రామనరెడ్డి ఆధ్వర్యమున యీ నెల 4న రక్షణనిధికి రూ 5 వందలు విరాళం సేకరించబడినది. ఈ మొత్తం అందోల్ తహసీల్దార్‌కు అందచేయ జరినది.

ఖమ్మం జిల్లాలో ఇప్పటికి 3.82 లక్షల సేకరణ

ఖమ్మం, జనవరి 7

ఖమ్మంజిల్లాలో డిసెంబర్ ఆఖరు వారం మురిసేనరికి రక్షణనిధి క్రింద రు. 38178 89ల నగదు2082గ్రాముల బంగారం వసూలయినాయి. పదిలక్షల టార్గెట్‌ను సాధించాలని కలెక్టర్ అపిదుల్లా సయీద్ ఖమ్మంజిల్లా పౌర రక్షణసమితి సమావేశములో ప్రసంగిస్తూ విజ్ఞప్తిచేశారు.

ఖమ్మంలో ఝుపేరీ పోడరీమణుల వృత్యప్రదర్శనంద్వారా రు. 2500 వసూలు చేయబడినట్లు ప్రకార ఉపసంఘ కన్వీనర్ శ్రీ హీరాలాల్ తెలిపారు. సైనికుల వాడకానికి పంపేందుకయి రు. 1600విలువగల వస్తువులు సేకరించబడినట్లు సంక్షేమ ఉపసంఘ కన్వీనర్ శ్రీ పి. తిర్మలరావుచెప్పారు.

జాతీయరక్షణ నిధికి భూమితిస్తులో వాల్గింట మూడువంతుల విలువమేరకు విరాళమివ్వడానికి 25 గ్రామాలు అంగీకరించాయని రక్షణ ఉపసంఘ కన్వీనర్ శ్రీ జి. ఉపేంద్రరెడ్డి తెలిపారు.

నిజాం సుగర్ ఫ్యాక్టరీ

కార్మికులు మరో 60 వేల రూపాయలు జాతీయ రక్షణనిధికి యివ్వనిర్ణయించారు. ఇప్పటికే వారు 3.75 లక్షలు ఇచ్చియున్నారు.

శ్రీ మల్లంపల్లి సోమశేఖర శర్మ అస్తమయం

విశాఖపట్నం, జన 7

ప్రఖ్యాత చారిత్రక పరిశోధకులు తెలుగు ప్రసక్తికి వన్నెచేకూర్చిన నిరాడంబర సాహిత్యసేవకులు శ్రీ మల్లంపల్లి సోమశేఖరశర్మ నేటి తెల్లవారుజామున యిక్కడ అస్తమించారని తెలుపుటకు చింతిల్లుతున్నాం.

మల్లంపల్లి సోమశేఖరశర్మ విజ్ఞానచంద్రికా సంస్థలో బహుకాలం శ్రీ ఆదిభట్ల నారాయణదాసుగారికి తోడుగా పనిచేసినవారు. తెలుగు భాషా సమితి వారి విజ్ఞాన సర్వస్వ నిర్మాణంలో ఎంతోకాలం సేవచేశారు. ప్రస్తుతం ఆంధ్ర విశ్వవిద్యాలయం చారిత్రక పరిశోధనల విభాగంలో కొన్నాళ్ళుగా పనిచేస్తున్నారు భారతి మాసపత్రికకు ముప్పు సహాయ సంపాదకులుగా కూడా సాహితీ సేవ చేశారు.

శ్రీ శర్మగారు లిపి నిపుణులు, పండితులు, చారిత్రక పరిశోధకులు- ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము ఏర్పాటు చేసిన తెలుగు లిపి సంస్కరణ సంఘానికి అధ్యక్షులుకూడా.

మల్లంపల్లి సోమశేఖరశర్మగారు ఎఫ్. ఏ. చదువుచు ఆంగ్ల భాషాధ్యయనమును చాలించుకొన్నారు. తదుపరి చరిత్ర పరిశోధన దీక్షబూని అనేక శాసనములను పరిశీలించి మరుగుపడిపోయిన అనేక చారిత్రకాంశములను వెలికితీశారు. ఆంధ్రుల చరిత్రకు వీరు మెరుగులు దిద్దారనడం అతిశయోక్తి కాదు వీరి పరిశోధనలనే యాలంబనముగ గొని కవి సమ్రాట్ విశ్వనాథ సత్యనారాయణగారు "ఆంధ్ర ప్రశస్తి" యనునొక ఖండకావ్య సంపుటిని నిబంధించారు. ఏ తదుపక్షమైన ఆ ఖండకావ్యమును మల్లంపల్లి సోమశేఖరశర్మగారికే అంకితం ఇచ్చారు. వీరి గొప్పతనమును ఆంధ్రులు గుర్తింపలేదని, గౌరవింపలేదని సత్యనారాయణగారు నిర్వేదమును పొంది సీ॥ "దిగ్గిలులేని పాండిత్యంబు వన్నెకురాని యీ పాడు కాలాన పుట్టి" అని కూడా పేర్కొన్నారు. అయితే ఈ గ్రంథము సత్యనారాయణగారు వ్రాస్తున్నట్లు, తమశేకృతి ఇవ్వనున్నట్లు సోమశేఖరశర్మగారికి తెలియనే తెలియదు. ఉ॥ "నీవనుకోనులేదు మరి నేనిది చెప్పనులేదుగాని అన్నా వినవయ్య చెటిరిదా చిరుపొత్తము నీకు నంకితంబై వెలయంగజేతు హృదయంబులు నీకును నీకు మాతృదేశానిదుఃఖదారికములై శ్రుతిగల్పె విషాద గీతికన్" అని సత్యనారాయణగారు తమ సహానుభూతిని వివరించారు: శ్రీ సి. నారాయణరెడ్డిగారు "కర్పూర వసంతరాయలు" అను తమ గేయ కావ్యమును మల్లంపల్లి సోమశేఖరశర్మగారి చారిత్రకాంశముల యాధారముననే రచించినట్లు పేర్కొన్నారు. సోమశేఖరశర్మగారి గొప్పతనము చారిత్రక పరిశోధనవల్లనే బయటపడినది.

హనుమకొండలో మిత్రికళాసమితి యేర్పాటు

వరంగల్, జన 7

హనుమకొండలో నెలకొల్పబడిన మిత్రికళాసమితికి శ్రీ కె. ఉపేందర్ యిటీవల ప్రారంభోత్సవము చేశారు. ఈ సందర్భములో జరిగిన సభకు శ్రీ డి.ఎల్. కాంతారావు అధ్యక్షత వహిస్తూ కళను గురించి ఉపన్యసించారు. శ్రీ యుతులు వెంకటేశ్వరరావు, వాండు, భరతన్, బాబూరావు, లక్ష్మణు, రాజు, రవీందర్, మోహన్ రెడ్డి ప్రభృతులు సభలో ప్రసంగించారు సమితి కార్యదర్శి శ్రీ వెంకటేశ్వరరావు వందనసమర్పణ చేశారు. సభకు హాజరయినవారికి చెనిటిపిండి చేయబడింది.

ఇక్కడ ఇక్కడ

ఇక్కడ ఇక్కడ

ఇక్కడ ఇక్కడ ఇక్కడ

పాడి అరేబియాకు యు.ఎస్. ఫైటర్ విమానాలు

వాషింగ్‌టన్, జన 7

పాడి అరేబియా ప్రభుత్వముతో స్కాటై కొన్ని ఫైటర్ విమానాలను ఒక డిప్లొమాటిక్ నౌకమయ్యి పైకి పోడు స్టేట్సు త్వరలో పంపగలదని ఇచ్చట వెల్లడింపబడింది.

పోయిన యౌవనము

మరియు ఆరోగ్యమును సంపాదించి తిరిగి తమ జీవితానందమును యోగ్యత సంపాదించుటకు నేడే సువిఖ్యాతి గాంచిన గవర్నమెంట్ రిజిస్టరుపొందిన డాక్టర్ చోపాన్ గారితో వెంటనే సంప్రదించండి. వారి దివ్యమైన ఔషధముతో నిరాశ చెందిన వేలకొలది యువకులకు జీవించటానికి ఇచ్చెను. ఉత్సాహాన్ని కలుగజేశారు. కావున ఈ సువర్ణావకాశమువల్ల లాభము పొందండి. స్త్రీ పురుషులకు ఉన్న గుప్త వ్యాధులను గూడా నమ్మకంగా బాగుచేశారు.

సంప్రదింపులకు సమయాలు:
ఉ॥ 9 గం॥ నుంచి 1 వరకు
సా॥ 5 గం॥ నుంచి 9 వరకు

కుల్దీప్ మెడికల్ హాల్,
Estd. 1947
బాంబ్లిషమన్, పబ్లిక్ గార్డెన్ రోడ్
హైదరాబాదు.

శ్రీ పొలిస హనుమాన్లు మృతి

విజయవాడ, జన 7

విజయవాడ ప్రముఖ పౌరులు శ్రీ పొలిస హనుమాన్లు సంతులు తమ 78వ యేట యీ నెల 3వ తేదీన బకింగ్ హాంపేటలోని స్వగృహంలో మరణించారు. వీరికి భార్య, ఒక కుమారుడు కుమార్తె ఉన్నారు. వీరు బకింగ్ హామ్ కర్ణాటక్ మిల్స్‌లో అసిస్టెంటు స్పిన్నింగ్ మాస్టరుగా తరువాత ఫ్యాక్టరీ ఇన్స్‌పెక్టరుగాను పనిచేశారు.

హైదరాబాదు, పౌరంగాబాదు, కామ్రూపు మిల్స్‌లో స్పిన్నింగు మాస్టరుగా కూడా పనిచేశారు.

గత 10 సంవత్సరాలుగా విజయవాడలోని భారత్ టైపుఫౌండ్రీ డైరెక్టరుగా ఉన్నారు. కొన్నాళ్ళు వీరు విజయవాడనుండి వెల్వడిన జన్మభూమి పత్రిక మేనేజరుగాకూడా పనిచేశారు. (స్వ.వి.)

నిజామాబాద్‌లో ఉపాధ్యాయుల సమ్మె

హైదరాబాద్, జనవరి 7

నిజామాబాద్‌లోని ఆదర్శ హిందీ విద్యాలయ ఉపాధ్యాయులు ఈ నెల రెండవ తేదీనుండి సమ్మె చేస్తున్నారు సవరింపబడిన వేతనపు స్కేళ్ళ నమలుపరించి జీతాల చెల్లింపు జరుగనందున వీరు ఈ సమ్మెకు పూనుకున్నారని తెలుస్తున్నది. ఈ సమస్యపై నే నిజామాబాద్ ఉపాధ్యాయ సంఘ కార్యదర్శి నిరాహార దీక్షను పూనడానికి గూడా నిర్ణయించుకున్నారు.

రు. 4.65 కోట్ల పొదుపు

బిహార్ ప్రభుత్వం సంకల్పం

పాట్నా, జనవరి 7

యుద్ధకాలపు పొదుపు చర్యగా 1962-63 ప్రణాళికా వ్యయం రు. 68.36 కోట్లలో రు. 4.65 కోట్ల పొదుపుచేయ బిహార్ ప్రభుత్వము సంకల్పిస్తున్నది.

బిహార్ రాష్ట్ర ప్రభుత్వ శాఖలు పదహారు ఈ నిమిత్తమై పొదుపు చేయాల్సి ఉన్నది. ఒక్క నదీలోయ ప్రాజెక్టులపైనే రు. 1.75 కోట్ల ఖర్చు తగ్గించబడుతున్నది.

హంగెరి యు-ఎన్. సంబంధాలు

బాగుపడే అవకాశాల పెరుగుదల

న్యూయార్క్, జనవరి 7

సమితి హంగేరికి చేసుకొనే చేయుక్రాడ్ కార్యక్రమాలు సమితి కార్యదర్శి ఉథాంట్ ఉత్తర్వులు చేయుటవల్ల సమితికి హంగేరి ప్రభుత్వముతోవున్న సంబంధాలు యింకా మెరుగయ్యే అవకాశాలు యెక్కువగాగలవని ఇక్కడ భావించబడుచున్నది.

హంగేరిభాషలో యు.ఎన్. కార్యకలాపాలు వారపు కార్యక్రమాలలో ప్రసారము చేయబడేవి.

ఈ కార్యక్రమాలలో హంగేరి సమస్యపై నివేదికలు యింతవరకు అమెరికన్ ట్రాస్పుమిటర్లపై ప్రసారము చేయబడుతుండేవి.

ఆకాశవాణి

హైదరాబాద్-ఎ

405.4 మీ (741 కిలోసై)

జనవరి 9 బుధవారం

ఉ॥ 6-30 సుప్రభాత్ (విజయవాడ నుండి రిలే), 6-35 కార్యక్రమ వివరణ, 6-45 భక్తిరంజని, 6-55 సూక్తిముక్తావళి, 7-00 తె-వా, 7-15 ప్రార్థనాంశం, 7-20 సంగీత శిక్షణ, 7-30 హిందూస్థానీ సంగీత శిక్షణ, దేశభక్తిగీతాలు, 7-45 భజన్, 8-00 అం-వా, 8-15 కె. ప్రేమిల-కర్ణాటక సంగీతం, 9-00 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 కార్మికుల కార్యక్రమం (విజయవాడనుండి రిలే), 1-00 మహిళా సమాజం, స్త్రీల కార్యక్రమము, పండుగొస్తుంది నాటిక, రచన: డి. వి. హనుమంతరావు, మీరు కోరిన పాట, పిలుస్తోంది నారీలోకం, మంగళం, 1-30 భజన్, 1-50 తె-వా, 2-00 హైదరాబాద్ బి వలె, 3-10 ఉ-వా, 3-20 హైదరాబాద్ బి వలె, 2-30 ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానికప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-20 కన్నడ శ్రోతలకు, 7-00 తె-వా, 7-15 అదాన్ ప్రదాన్, శాకీయ ప్రశాపరుచి తాప అన్నమరాజ్, ప్రసంగము (హిందీ) సురేంద్రలాల్ త్రిపాఠి 7-30 ఉ వా, 7-45 హైదరాబాద్ బి వలె, 8-00 వాటిక (విజయవాడనుండి రిలే), 8-30 ఢిల్లీనుండి, 8-40 పాల్ఘాట్ మణి అయ్యర్ : లయచిత్రం, 8-55 ప్రస్తుతాంశం, అం-వా, 9-15 ఆంగ్ల కార్యక్రమము, 9-30 ఢిల్లీనుండి రిలే, 10-00 భజన్, 10-35 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

హైదరాబాదు-బి

89.42 మీ (3355 కిలోసై)

ఉ॥ 6-30 హైదరాబాద్ ఎ వలె, 7-45 ప్రసార సమాప్తి.

49.02 మీ (6120 కిలోసై)

8-00 హైదరాబాద్ ఎ వలె, 9-05 ప్రసార సమాప్తి.

42.02 మీ (7140 కిలోసై)

మ॥ 12-30 హైదరాబాదు ఎ వలె, 2-00 వాతావరణసూచన, కె. ప్రమిల, 2-30 ప్రసార సమాప్తి.

60.12 మీ (4990 కిలోసై)

సా॥ 6-00 హైదరాబాద్ ఎ వలె, 6-20 గ్రామస్థుల కార్యక్రమము, 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమం, 7-30 శ్లోకాలు కోరిన పాటలు, 8-00 హైదరాబాద్ ఎ వలె, 8-30 వాద్యగోష్ఠి, 9-45 హైదరాబాదు ఎ వలె, 10-00 సంగీతామృతం, ఎమ్. ఎల్. వసంతకుమారి, 10-20 హైదరాబాద్ ఎ వలె, 10-35 వాతావరణ, సూచన, ప్రసార సమాప్తి.

విజయవాడ

357.1 మీ (840 కిలోసై)

ఉ॥ 6-30 సుప్రభాతం, 6-35 ప్రసార తరంగిణి, 6-45 భక్తిరంజని, 7-00 తె-వా, 7-15 నేటి విశేషము, 7-20 సంగీత శిక్షణ, 7-30 గాత్ర సంగీతము, 8-00 అం-వా, 8-15 హిం-వా, 8-30 హైదరాబాదు వలె, 9-00 వార్తల వ్యాఖ్యానం 9-05 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 కార్మికుల కార్యక్రమము, కార్మికుల విజ్ఞాన కార్యక్రమము, ప్రస్తుత విశేషము, మన కర్తవ్యము, 1-00 మహిళాసమాజము 1-30 లలిత సంగీతం: ఎమ్. వి. నాగరాజు, 1-50 తె-వా, 2-00 వాతావరణసూచన, ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానికప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-20 గ్రామస్థుల కార్యక్రమము, జానపదగీతాలు, దూడమ్మ దూడ, జానపద గేయము, గ్రామసహకార సంఘములు, ప్రజావరములు, ఫిల్మ్‌గీతము, చెరుకునాట్లు, కొత్తవంగడములు, ప్రకటనలు, ధరలు, వాతావరణము, 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము ఫిల్మ్ గీతము, విశేషాలేమిటి, చేయంగల చిన్నపాలు, 7-30 డాక్యుమెంటరీ చిత్రసమీక్ష, 7-45 రణదుందుభి సంగీత రూపకము సమర్పణ: పి. విశ్వనాథం, 8-00 స్వప్నము - సత్యము నాటిక రచన: వి. శివరామరావు, 8-30 ఆంగ్ల కార్యక్రమము, 8-40 వాద్యబృందము, 8-55 ప్రస్తుతాంశం, 9-00 అం-వా, 9-15 ఢిల్లీనుండి రిలే, 10-00 గాత్ర సంగీతము, 10-35 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

హైదరాబాద్ జిల్లా పరిషత్తు సోషల్ వెల్‌ఫేర్ విభాగంలో పనిచేసే యు. డి. సి. శ్రీ గుండయ్య మొన్న మధ్యాహ్నము హృదయ వలనగా ఆకస్మికముగా మరణించారు. వీరి వయస్సు 32 సంవత్సరాలు.

చౌనుండి శ్రీనెహ్రూకు సరికొత్త సందేశం

సంప్రదింపులకై ఛార్జిడి అఫేర్స్ శ్రీ పెనర్జీ ఢిల్లీ ప్రయాణం

పెకింగ్, జనవరి 7

పెకింగ్‌లోని భారతదౌత్యాధికారి డా॥ పి. కె. పెనర్జీ యీవేళ విమానములో ఢిల్లీకి బయలుదేరి వెళ్ళారు. ఆయన భారత ప్రభుత్వంతో సంప్రదింపుల నిమిత్తం వెళ్ళినట్లు భారత రాయబార కార్యాలయ ప్రతినిధి ఒకరు రాయిటర్ విలేఖరికి తెలిపారు.

చైనా - ఇండియా సరిహద్దు వివాదంపై చైనా ప్రధాని చౌ ఎన్ లై నుండి స్వయంగా శ్రీ పెనర్జీ ఒక సందేశాన్ని శ్రీ నెహ్రూకందజేయడానికి వెళ్ళారని అభిజ్ఞవర్గాలు తెలుపుతున్నాయి.

కొలంబో సమావేశ ప్రతినిధులుగా శ్రీమతి సిరిమావో, డా॥ సుకార్నో యోలు పెకింగ్‌లో చర్చలు ముగించి ఢిల్లీ బయలుదేరనున్న విషయం పాఠకులకు తెలిసినదే.

వైరా సమితిలో 20 వేలు సేకరణకు నిర్ణయం

ఖమ్మం, జనవరి 7

ఈనెలలో ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి ఖమ్మం విచ్చేసేప్పటికి 5 లక్షలు వసూలు చేసి రక్షణ నిధిగా సమర్పించడానికి కృతనిశ్చయతను జిల్లా కలెక్టర్ అవసరాల్లా సయీద్ వైరాలో యీనెల 1 న జరిగిన ఒక బహిరంగసభలో ప్రకటించారు.

దేశ రక్షణకు విరాళాలిచ్చి తోడ్పడడం ఒక పద్ధతి సహాయ; ధరలనరికట్టడం ద్వారాను, అధికోత్పత్తి సాధించడంద్వారానూ కూడా దేశ రక్షణకు తోడ్పడవచ్చునని ఆయన పేర్కొన్నారు.

ఖమ్మం ఆర్. డి. ఓ శ్రీ ఏ. రాజారెడ్డి కూడా ప్రసంగించారు. వైరా సభలో సమితి అధ్యక్షుడు శ్రీ సి. హెచ్. నరసయ్య, కె. నాగభూషణం బ్లాక్ రక్షణ సమితి ఉపాధ్యక్షుడు శ్రీ కె. రంగారావు జిల్లా పౌరసంబంధాల అధికారి ప్రసంగించారు కూడా.

వైరా సమితి ప్రజలు 20 వేలు వసూలు చేసి యివ్వడానికి నిశ్చయం ప్రకటించారు

మధిర తాసిల్దార్ శ్రీ బి. వి. రామారావు ధన్యవాదాలు సమర్పించారు.

కాశ్మీర్ సమస్యపై అయూబ్ ఆశాభావం

న్యూయార్క్, జనవరి 6

కాశ్మీర్ సమస్య పరిష్కారం కాగలదన్న ఆశాభావాన్ని పాక్ అధ్యక్షులు అయూబ్ ఖాన్ వెల్లడించాడు.

ఒక టెలివిజన్ ఇంటర్వ్యూలో ప్రధాని నెహ్రూ భారతదేశంలో అధికారంలో ఉన్నంత కాలం కాశ్మీర్ సమస్య పరిష్కారం కాదని మీరు తలుస్తారా? అని వేయబడిన ప్రశ్నకు సమాధానమిస్తూ అయూబ్ ఖాన్ తాము ఈ సమస్య పరిష్కరింపబడుతుందని ఆశిస్తున్నారు గాని నిరాశగాని చెందడము లేదని ప్రధాని నెహ్రూ గారి వాగ్దానాన్ని గ్రహించి పాకిస్థాన్‌తో స్నేహాన్ని నెరపడంలో గల ప్రయోజనాన్ని గ్రహిస్తే ఈ సమస్య పరిష్కారం కావచ్చునని అన్నారు.

చైనా-పాకిస్తాన్ సరిహద్దు ఒప్పందం

మరో ఆరువారాలలో సంతకాలు జరుగుతాయట

రావల్పిండి, జన 7

చైనాతో పాకిస్తాన్ సరిహద్దు ఒప్పందము స్థిరీకరణ డాక్యుమెంట్లు పూర్తిచేసుకోడము మరో వాగ్దియు వెల్లో పూర్తిగాగలదని పాకిస్తాన్ విదేశాంగ మంత్రి మహ్మదలీ నిన్న అన్నాడు.

మహ్మదలీ చైనా పర్యటన కూడా మరో ఆరువారాల్లో ఏర్పాటు కానున్నది. అతడు చైనా పర్యటన సందర్భముగా చైనా-పాకిస్తాన్ సరిహద్దు ఒప్పందముమీద సంతకాలు చేయగలడని అభిజ్ఞులు భావిస్తున్నారు. మహ్మదలీ చైనా పర్యటన తేదీని ప్రెసిడెంట్ అయూబ్ ఖాన్ ప్రకటించగలడట.

శ్రీమతి సిరిమావో పాంగైరాక

పెకింగ్, జనవరి 7

చైనా రాష్ట్రాలు పర్యటన కార్యక్రమముపై సింహళ ప్రధాని శ్రీమతి సిరిమావో అందారు నాయకే నిన్న పాంగైరాకపోవడి.

హాంగ్‌చెమాన్ వారు రైలులో పాంగైరేరారు. ఆమెతోటు చైనా ప్రధాని చౌఎన్‌లై విదేశాంగమంత్రి మార్షల్ చెన్ యీకూడ ఉన్నారు.

రక్తదానానికి అధికారిక కేంద్రాలు

హైదరాబాదు, జనవరి 7

జాతీయ అవాంతర పరిస్థితి కారణముగా జనసులకయి ఇచ్చే రక్తదానాలను ప్రభుత్వము అనుమతించిన దిగువ అనుపత్రులలో మాత్రమే స్వీకరిస్తారని ప్రజలకు తెలియజేయడము జరుగుతున్నది.

అంటనగరాల్లో రక్తపుబ్యాంకులు:-
1. కేంద్రీకృత పుబ్యాంకు, ఉస్మానియా అనుపత్రి హైదరాబాదు. 2. ప్రభుత్వ ప్రసూతి అనుపత్రి, హైదరాబాదు, 3. నిలోఫర్ అనుపత్రి హైదరాబాదు, 4. రొమ్ము జబ్బుల అనుపత్రి, టి.బి. ఎర్రగడ్డ హైదరాబాదు, 5. రేడియము సంస్థ, కాన్సర్ అనుపత్రి హైదరాబాదు, 6. గాంధీ అనుపత్రి సికింద్రాబాదు.

జిల్లాలోని రక్తపు బ్యాంకులు:-
1. కింగ్‌జార్జి అనుపత్రి విశాఖపట్నము, 2. ప్రభుత్వజనరల్ అనుపత్రి కాకినాడ, 3. ప్రభుత్వ జనరల్ అనుపత్రి గుంటూరు, 4. ప్రభుత్వజనరల్ అనుపత్రి కర్నూలు, 5. మహాత్మాగాంధి మెమోరియల్ అనుపత్రి వరంగల్లు, శ్రీకాకుళం. 7. జిల్లా హెడ్ క్వార్టర్స్ అనుపత్రి ఏలూరు, 8. జిల్లా హెడ్ క్వార్టర్స్ అనుపత్రి మచిలీపట్నము, 9 జిల్లా హెడ్ క్వార్టర్సు అనుపత్రి అనంతపురము, 10. జిల్లా హెడ్ క్వార్టర్సు అనుపత్రి చిత్తూరు, 11. జిల్లా హెడ్ క్వార్టర్సు అనుపత్రి కడప. 12. జిల్లా హెడ్ క్వార్టర్సు అనుపత్రి నెల్లూరు. 13. జిల్లా హెడ్ క్వార్టర్సు అనుపత్రి రాజమండ్రి, 14 జిల్లా హెడ్ క్వార్టర్సు అనుపత్రి నిజామాబాదు, 15. ప్రభుత్వ డబ్ల్యు.యస్.డి.టి సి.డి. అనుపత్రి నెల్లూరు, 16. నాగార్జున సాగర్ అనుపత్రి విజయపురి నార్తు.

మెసర్స్ కళ్వ సూర్యనారాయణ
కమీషన్ ఏజంటు ఉస్మాన్ గంజ్
ఫోన్ నెం 4412
హైదరాబాద్, జనవరి 7
(క్వింటల్ ధరలు)

(క్వింటల్ అంటే 100 కిలో గ్రాములు)	
పాలకుర్లు బియ్యం	46.50 56.50
గుజ్జలు	48.00 58 50
నెం. 19 నెంబర్లు	48.00 58.00
దొడ్డుబియ్యం	45.00 50.00
జవంగి	44.00 49.00
వానకరాలు	45.00 50.00
అంగారుతీగెలు	63.00 65.00
గాజెబియ్యం	40.00 48.00
24 నెంబర్లు	64.00 67.00
ఎస్. కె. కె. బియ్యం	63.00 65.00
పాంబర్లు	50.00 56.00
వరంగల్ పాంబర్లు	61.00 75.00
కుసుమబియ్యం	56.00 58.00
పచ్చజొన్నలు	84.00 85 50
తట్టజొన్నలు	38.00 41 00
తెల్లజొన్నలు	54.00 60.00
వసువు	158.00 160.00
కందులు పెద్దవి	47.00 49 00
కందులు చిన్నవి	40.00 41 00
మినుములు	59.00 64.00
పెసగలు	49.00 51.00
పెసలు	46.00 47.50
ఉలవలు	29 50 39 50
నెల్లం	47.00 53.00
మిరపకాయలు	170.00 280.00
చింతపండు	70.00 120.00
పుల్లగడ్డ	28.00 39.0
యెల్లగడ్డ	105.00 120.00
నెల్లనువ్వులు	90 00 115 00
ఆముదాలు	59.00 61.00
వేరుశనగలు	43.00 60.00
పసుపులు	59.00 68.00
ఇలాతిపల్కు పెద్దది	85.00 87.00
ఇలాతిపల్కు చిన్నది	64.00 67.00
ఎస్.సిగోధుమలు	65.00 72.00
శర్బతి గోధుమలు	50.00 59.00
పత్తిగింజలు	87.00 88 50
కందిపప్పు పెద్దది	68 00 70.00
కందిపప్పుచిన్నది	68 00 65.00
పెసరపప్పు	82.00 83.00
మినుపపప్పు	83.00 83.00
పెసలపప్పు	84.00 88.00
పత్తి-నూలు నెం 10 కిలోలు	18-19 13-25
కల్నిపింజ	24-25 25-50

గ్రామీణ విద్యుచ్ఛక్తి పథకాలు

కనీసం నూరుకోట్ల రూపాయలు కావాలని శ్రీ ఎ-సి- ప్రకటన

హైదరాబాదు, జనవరి 7

ఆంధ్రప్రదేశ్‌లో అన్ని గ్రామాలకు విద్యుచ్ఛక్తిని సరఫరా చేయాలంటే వందకోట్ల రూపాయలు కావాలి. కాని మూడవ ప్రణాళికాకాలంలో కొన్ని కోట్ల రూపాయలతో మనం వ్యయపరచగలుగుతున్నాం అని రాష్ట్ర ఇరిగేషన్ విద్యుచ్ఛక్తి శాఖమంత్రి శ్రీ ఎ. పి. సుబ్బారెడ్డి తెలిపారు.

నిన్న సాయంత్రం ఎలక్ట్రికల్ ఇంజనీర్స్ సమావేశంలో ప్రసంగిస్తూ వీరు పైవిషయాన్ని వెల్లడిచేశారు. ఇనీస, పంచవర్ష ప్రణాళికకు రు. 25 కోట్ల చొప్పున గ్రామీణ విద్యుచ్ఛక్తి పథకాలకు అలాట్ చేస్తే కొన్ని ప్రణాళికల కాలంలో నైనా అన్ని గ్రామాలకు విద్యుచ్ఛక్తి లభ్యం కావచ్చన్నారు వీరు.

కైరాన్‌కు లక్షా 20 వేల నిధి సమర్పణ

అమృత్‌సర్, జన 7

అమృత్‌సర్ గ్రామీణ రక్షణసమితి వారు నిన్న పంజాబ్ ముఖ్యమంత్రి సర్దార్ ప్రతాప్‌సింగ్ కైరాన్ కు లక్షా 20 వేల 888 రూపాయలచెక్కును సమర్పించారు.

ఈ సందర్భంగా జరిగిన బహిరంగ సభలో మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ బి. పి. మండ్లాయికూడా ప్రసంగించారు.

మీ ప్రేమోత్సుకత

దుర్గమమైన హిమాలయ ప్రాంతంలో ఎన్నో కష్టపరిస్థితులలో దేశసరిహద్దులను కాపాడుతున్న వీరులైన మన సైనికులు మీరు కానుకలుగా పంపే చెప్పని బట్టలను యెంతో గొప్పగా పరిగణిస్తారు.

ఈ క్రింది వస్తువులను పంపండి

ఉన్నిబట్టలు, లోపల ధరించే బనీన్లు, డ్రాయర్లు, కేప్ కంఫర్టర్లు, స్కార్ఫ్స్, మేజోళ్లు, గ్లోవ్స్, పుల్లోవర్లు, దుప్పట్లు, కాటన్ బిల్లో-స్లిప్పులు (3' × 1½) (తెలుపు) నూలు పక్కదుప్పట్లు (తెలుపు) "సజమా" సూట్లు తెలుపు.

శస్త్ర చికిత్సకుపయోగించే కాటన్ వూలు, బాండేజీలు, (బూడిద, వైమానికదళ నీలం, ఖాళీ బీక్ లేక ఇతర "న్యూట్రల్" రంగులలో ఏదైనా మంచిది)

ప్యాకెట్లలోవున్న వస్తువుల వివరాలను ప్యాకెట్లపై స్పష్టంగా తెలపాలి. వాటిని యీ క్రింది చిరునామాకు రవాణా ఛార్జీలు చెల్లించి పంపాలి.

1. అడ్మినిస్ట్రేటివ్ కమాండెంట్, హెడ్ క్వార్టర్స్, సికింద్రాబాదు స్టేషన్ బొలారం లేక 2. స్టేషన్ కమాండర్, ఎయిర్ ఫోర్సు స్టేషన్ బేగంపేట హైదరాబాద్ లేక 3. శ్రీ యం. హెచ్. కె. ఘజ్నావీ, గవర్నర్ సహాయ కార్యదర్శి, రాజభవన్ హైదరాబాదు.

పారిశ్రామిక ఋణములు
ఆంధ్రప్రదేశ్ లో మాత్రమే
రు. 10,000/- నుండి రు. 20,00,000/- వరకు
పనిలో నున్నవారు:
* చేతిపనుల తయారి * భద్రపఱచుట * పవర్ అప్లికేషన్
* మైనింగ్ * హోటళ్ళు * రోడ్డు లేక నీటిమీద రవాణా.
పరిమితి 10 - 12 సంవత్సరములు
డిఫర్డ్ పేమెంట్ గ్యారంటీలు తీసుకొనబడును.
మిగతా వివరములకు సంప్రదించండి:
ఏ. పి. స్టేట్
ఫైనాన్షియల్ కార్పొరేషన్
ఛాపెల్ రోడ్ గన్‌ఫౌండ్రి హైదరాబాద్.

8వ సంయుక్త వారం!
సారథి స్టూడియోస్:
ఆత్మబంధువు
దర్శకత్వం: రామకృష్ణ.
దీపక్ రాజేశ్వర్
ప్రతిరోజు 3 ఆటలు: 2-00, 7-80, 10-30
—నవయుగ.

18వ సంయుక్త వారం
రాజలక్ష్మి ప్రొడక్షన్స్:
రక్త సంబంధం
(తెలుగు)
దర్శకుడు: వి. మధుసూదనరావు
సంగీతం: ఘంటసాల
రాహత్-ముషీరాబాద్
ఆటలు: 7-30, 10-30.
సెలెక్టు-బొలారం
ఆటలు: 2-00, 7-30, 10-30.
—ఈస్టిండియా రిలీజ్.

జనవరి 8, 9 10 తేదీలు
సా॥ 2-0 గం॥
మ్యాట్నీ ఆటలు:
విజయవాడ:
దేవదాసు
(తెలుగు)
నా: నాగేశ్వరరావు, సావిత్రి, ఎన్.టి.ఆర్. నాగేశ్వరరావు.
కమల్ టాకీస్
చాదర్‌ఘాట్.

మీములకు విందైన ధ్వనికి పాటిలేనిది!
నేషనల్ ఎక్కో రేడియో
మోడలు బి-764
నేషనల్ ఎక్కో రేడియో మోడలు బి-764 అడుగు విశ్రమైన అంశములు కలిగినది. రేడియోలో యింత స్పష్టమైన ధ్వనిని వినలేదని మీరే అంటారు! చూడ ముచ్చటైన యీ రేడియో ధర ఆశ్చర్యకరమైనంత తక్కువ! నేడే మీ నేషనల్-ఎక్కో రేడియో డీలరువద్ద దానిని చివండి!
మోడలు బి-764: 3 బ్యాండ్ సెట్, 4 వాల్వులు, 3 బ్యాండులు. బంగారు రంగు తాపడములతో అందమైన ప్లాస్టిక్ క్యాబినెట్.
Rs. 265.00 ఎక్సైజ్ డ్యూటీతో సహా; పన్నులు తరవము.
నేషనల్ ఎక్కో రేడియోలు శ్రేష్ఠమైనవి ...అవి 'మాస్టర్‌పీస్' చేయబడినవి
జెనరల్ రేడియో & అప్లయన్సెస్ లిమిటెడ్
బొంబాయి . కలకత్తా . పాట్నా . మద్రాసు . బెంగుళూరు . ఢిల్లీ . సికిందరాబాదు
ప్రత్యేకాధికారం పొందిన డీలర్లు:
(1) కాళిదాస్ రేడియోస్ సుల్తాన్‌బజార్, హైదరాబాద్, ఫోన్: 4594
(2) కాళిదాస్ బి. పురోహిత్ 6642, రాష్ట్రపతిరోడ్, సికింద్రాబాద్, ఫోన్: 7292.
(3) ఎస్. వి. జెస్ రేడియో & ఎలక్ట్రికల్స్ 5-8-542, అబిడ్‌రోడ్, హైదరాబాద్-(ఆం. ప్ర.)

స్టెయిన్‌లెస్ స్టీల్ చెంచా
వైల్ గర్ల్ స్టోర్
స్వస్తిక్ ఆయిల్ మిల్స్ లి. బొంబాయి

రేపు ఉ॥ 10-30 గం. గొప్ప విడుదల

భారతీయ ఇతిహాస గాథలలో హిందువుల, సిఖ్ ధర్మము చిత్రించిన మహత్తర పౌరాణిక చిత్రము.

జయంతి పిక్చర్స్ వారి:

శ్రీ కృష్ణార్జున యుద్ధము

నిర్మాత, దర్శకుడు: కె. వి. రెడ్డి B. Sc. (Hons)

కా. ఎన్. టి. రామారావు, ఎ. నాగేశ్వరరావు, బి. సరోజాదేవి, గుమ్మడి, వి. నాగయ్య, ఎస్. వరలక్ష్మి, శ్రీరంజని, ఛాయాదేవి, మిక్కిలినేని, కాంతారావు, చదలవాడ, కుటుంబరావు.

ప్రభాత్-హైదరాబాద్ ప్యారడైజ్-సికింద్రాబాద్

రోజుకు నాల్గు ఆటలు:

10-30, 2-00, 6-00, 9-00 గం॥

రెండు సినిమాలలో ఆదివారం వరకు మాత్రమే.

మీ సీట్లు అడ్వాన్స్‌గా బుక్ చేసుకోండి ఆటలసమయాల గమనించండి.

మరియు రామా హనుమాన్ మోహన్ సుందర్
వరంగల్ రాయ్‌చూర్ నిజామాబాద్ ఖమ్మం
—విజయ విడుదల.

సంక్రాంతికి గొప్ప ఆకర్షణ

ప్రేమకు తారతమ్యములుండవు...కాని-ఇరుగుపొరుగు యువతీ యువకుల ప్రేమకు ధనిక పేదరిక వ్యత్యాసములు అడ్డంకులై బాధిస్తాయి. అట్టి ప్రేమికులు ఎదుర్కొనే సమస్యలను, తప్పక చూడండి.

సంగీతం: మ స ర్ వేణు.

నటీనటులు: ఎన్. టి. రామారావు, కృష్ణకుమారి, జానకి, గుమ్మడి, రేలంగి, వంధ్య, సి. యస్. ఆర్, నిర్మల, బాలయ్య, గిరిజ, శోభన్‌బాబు బాలకృష్ణ, యల్. విజయలక్ష్మి, ఇ. వి. సరోజ, నాగయ్య, రాజకుమారి.

మొదలగువారు నటించిన గొప్ప చిత్రము.

జనవరి 11 (శుక్రవారం) ఉ॥ 10-30 ఆటతో ప్రారంభం॥

ప్రతిరోజు 4 ఆటలు: ఉ॥ 10-30, 2-30, 7-30, రాత్రి 10-30 గం.

సాగర్- హైదరాబాద్ & మనోహర్-సికింద్రాబాద్

సత్యమేజయం, కృష్ణానది డాక్యుమెంటరీలు

రాష్ట్ర సమాచార శాఖ కృషికి ముఖ్యమంత్రి ప్రశంస

హైదరాబాదు, జన 7

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సమాచార శాఖ దేశ రక్షణ కృషికి కావిస్తున్న కృషిని చిత్రీకరిస్తూ నిర్మించిన "సత్యమేజయం" అను తొలి డాక్యుమెంటరీ చిత్రాన్ని నేటి సాయంత్రం దిల్షాద్ టాకీసులో ప్రదర్శించారు. ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి ప్రధానాతిథిగా విచ్చేసి ది జ్ఞాత్రంగా రాష్ట్రంలో కనిపిస్తున్న రక్షణ చైతన్యాన్ని యీ చిత్రం ప్రదర్శించినందుకు దీని నిర్మాణానికి దేశంలో ప్రథమంగా ఆంధ్రప్రదేశ్ సమాచారశాఖ పూనుకున్నందుకు ప్రశంసించారు. ఈ చిత్రాన్ని పాథే స్టూడియోస్ సహకారంతో నిర్మించారు.

సమాచారశాఖ డైరెక్టర్ శ్రీ నరేంద్రలూథర్ స్వాగతం చెప్పారు. సత్యమేజయం ఆంగ్ల చిత్రానికి శ్రీ లూథర్ వ్యాఖ్య ప్రదానం చదివారు. తెలుగు చిత్రానికి వ్యాఖ్య శ్రీ ఆనంద మోహన్ చదివారు. రాష్ట్రంలో పారిశ్రామిక సేవా రకాల విస్తారం, స్టేట్ బ్యాంకులో బంగారు అక్షరాల నేకరణ, ఉస్మానియా దవాఖానాలో రక్తనిధి కేంద్రం శాస్త్రీయకలాపాలు యీ చిత్రంలో ప్రదర్శించబడ్డాయి. ఆంధ్రప్రదేశ్ ప్రకృతి శోభ, ప్రజల జీవన రీతులుకూడా చిత్రానికి చక్కని వేవథ్యం కల్పించాయి.

ఈ సందర్భంగా కేంద్ర ఫిలిం డివిజన్ సహకారంతో రాష్ట్ర ప్రభుత్వం నిర్మించిన "కృష్ణానది" "ఆంధ్రప్రదేశ్" అను మరో రెండు డాక్యుమెంటరీలు కూడా ప్రదర్శించబడ్డాయి. పర్వతాలలో ఇన్జంచి పాగరంలో కలిసేవరకూ కృష్ణానది విశేషాలు, జీవితాలు, ఉపనదులు, ప్రాజెక్టులు అన్నీ సమగ్ర చిత్రంలో హందువరిచారు. [illegible] రాష్ట్ర [illegible] కలియగ [illegible] ఇది ఏడాదిపాటు దేశ వ్యాప్తంగా విడుదలైంది.

ఈ మూడు చిత్రాల్లోకూడా నేపథ్య కథనం మరో అంశం శ్రవణరీయమూ, పఠనీయమైన నిష్పక్షపాతమైన నేపథ్య వాక్య సంగీతం.

[illegible]

[illegible] ఆగ్, జన 7

చైనా కమ్యూనిస్టు పార్టీ అధ్యక్షుడు మావో జేడుంగ్ సింహళ ప్రధాని శ్రీమతి సిరిమావోను, ఇండోనీషియా విదేశాంగ మంత్రి డా॥ సుబాంద్రియోను ప్రకటించారు.

ఇరువురూ పెకింగ్‌లో వారందివారుగా ఉన్న విషయం పాఠకులెరిగినదే. డా॥ సుబాంద్రియో తన పర్యటన ముగించుకొని నేడు కాంటన్ మీదుగా స్వదేశానికి వెళ్ళాడు.

రాష్ట్ర విద్యుచ్ఛక్తిబోర్డు జాలాన్ని 1963 మార్చి అఖరునుండి మరో 8 నెలలు పొడిగిస్తూ ఉత్తర్వులు జారీ అయినవి.

రేపు సంయుక్త వారం!

విజయగోపాల్ ప్రొడక్షన్స్:

చిత్రితమ్ముడు

దర్శకత్వం: తిలక్

సంగీతం: పెండ్యాల.

నా॥ కాంతారావు, రాజబాల, రమణారెడ్డి, రాజసులోచన, సూర్యకాంతం.

గెస్టుఆర్టిస్టులు: జగ్గయ్య, దేవిక.

దిల్‌షాద్ మనోహర్

హైదరాబాద్. సికింద్రాబాద్.

ఆటలు: 7-30, 10-30.

శనివారం:

మార్కండేయ- వరంగల్

—పూర్ణా పిక్చర్స్ విడుదల.

దిగుమతివిధానంలో మార్పుల పరిశీలన

న్యూఢిల్లీ, జనవరి 7

దేశపు ఆర్థికపరిస్థితికి, ఉత్పత్తిస్తోమతకూ, ప్రజల జీవన ప్రమాణాలకూ ఇంకా ఎన్నో అంశాలకు దేశపు ఎగుమతి దిగుమతులు దర్పణంవంటివి. ఏ దయినా ఒక దేశములో పరిశ్రమలూ వాణిజ్యమూ, వస్తూత్పత్తి శక్తి సామర్థ్యాలూ, గరకరశాలవరుకుల వస్తువుల వాడకం యేవిధంగా ఉన్నదీ ఈ ఎగుమతి దిగుమతులను బట్టి సులభముగా తెలుసుకోవచ్చు. ఉన్న అవసరాలకు తగ్గట్టుగా ప్రభుత్వం ఎగుమతి దిగుమతులలో మార్పులు చేస్తూ ఉంటుంది. దేశంలో పరిస్థితుల పోకడలను ముందుగానే గమనించి రానున్న అర్థసంవత్సరానికిగాను యెగుమతి దిగుమతుల విధానాన్ని ప్రకటిస్తుంది ప్రభుత్వము. అంటే రానున్న ఆరు నెలల్లోనూ ఏయే సరుకులను ఎగుమతి చేయబోతున్నదీ ఏయే సరుకులను దిగుమతి చేయదలుచుకున్నదీ ముందుగా ప్రకటిస్తారన్న మాట. పారిశ్రామికులూ తదితర వస్తూత్పత్తిదారులతోనమూ వ్యాపారస్థులతోనమూ ప్రభుత్వం తమపనిచేస్తూంటుంది. ఈ ప్రకటించే విధానాన్నిబట్టే ఎగుమతి దిగుమతులకు లైసెన్సులు మంజూరు చేయడం కూడా ఆధారపడి ఉంటుంది సాధారణముగా.

1962 అక్టోబరునుంచి 1963 మార్చి నెలతో అంతమయ్యే అర్థసంవత్సరానికి తమ దిగుమతుల విధానాన్ని ఇటీవల ప్రకటించింది భారత ప్రభుత్వం. మామూలుకంటె ఈ ప్రకటన ఈసారి కొంత ఆలస్యమయింది. చైనా దురాక్రమణ మూలముగా దేశములోపర్వ దిన అత్యవసర పరిస్థితిదృష్ట్యా ప్రభుత్వం తమ విధానాన్ని సంస్కరించవలసి వచ్చింది.

దేశ రక్షణ కార్యక్రమానికి ప్రత్యక్షంగా దోహదంచేసే పరిశ్రమలకు అవసరమయిన ముడి పదార్థాల కోసము కేటాయింపులను ఇదివంకటిమోస్తరే [illegible] కొన్ని సందర్భాలలో పెంచారు. జీపులు, ట్రక్కులు, టయిర్లు [illegible] లు ఉన్ని వస్త్రాలు - వీటితయారు ఈ రకం పరిశ్రమలకు ఉదాహరణగా చెప్పుకోవచ్చు. పెట్రోలియం సరుకుల దిగుమతులూ, ఇనుప మిశ్రమం కాని లోహపు దిగుమతులూ పెరుగుతాయి. ఉక్కు దేశంలోనే హెచ్చుగా ఉత్పత్తి అవుతూ ఉన్నాకూడా వాటి దిగుమతులు అలాగే ఉంటాయి. మన సైనిక బలాలకు అవసరమయిన వస్తువులను విస్తారంగా ఉత్పత్తిచేయడానికి లోహాలు అవసరముగా కావలసివస్తాయి మనకి అత్యవసరమైన సరుకులను దిగుమతి చేసుకోడానికి గాను చెల్లించవలసిన విదేశీ ద్రవ్యాన్ని ఆర్జించడానికి మన యెగుమతులను ప్రోత్సహించడం అవసరమవుతుంది. అంటే యెగుమతి అయ్యే సరుకులను ఉత్పత్తిచేసే పరిశ్రమల ముడి పదార్థాలకు అధికప్రాధాన్యం చూపడం అవుతుందన్న మాట. జీడిమామిడి కాయలను దిగుమతి చేసుకోడానికి మనం కొంత సొమ్ము ఖర్చు చేయవలసి వస్తుందనుకోండి. అయితే జీడిపప్పును మళ్ళీ యెగుమతి చేయడం ద్వారా అంతకంటె యెక్కువసొమ్మే మనకు లభిస్తుంది. తోళ్ళూ, చర్మాలూ వాటిని వడుము చేయడానికి ఉపయోగించే పదార్థాలు వీటిని కూడా దిగుమతి చేసుకుంటాము. కాని వడుము చేసిన తోళ్లనూ, తోలు సామాన్లను యెగుమతిచేయడమువల్లఅంతకుఎన్నో రెట్లు డబ్బు మనకు ముడుతుంది కనక ఆ ఇలాంటి సరుకులను కూడా ఉదారంగానే దిగుమతి చేసుకోనివ్వడమవుతుంది. ఇక ఎన్నో రకాల ఇంజనీరింగ్ సామగ్రులు రసాయనిక పదార్థాలను తయారుచేసే వారికి మామూలుగా వారికి కలిగించే కోటాలేకాక దరిమిలా ఉండే ఎగుమతిలమ్మకాలను దృష్టిలో ఉంచుకొని కూడా ముడిపదార్థాలనూ విడిభాగాలనూ దిగుమతి చేసుకోడానికి అనుమతిస్తారు. ఎంచేతంటే యీ రకం పరిశ్రమలలో తయారయ్యే సరుకుల యెగుమతి మూలముగా మనకు నిలకడగా కొంత విదేశీ ద్రవ్యం లభిస్తూ ఉన్నది.

కేవలం వ్యాపారరీత్యా ఉండేదిగుమతులకోసం చేసేఖర్చును తగ్గించడము అవసరమవుతుంది. కనకకొన్ని ఇతర సరకులకిగాను కేటాయింపులనుకూడా తగ్గించవలసి వస్తున్నది. అయితే ఒకటి. మామూలు ప్రజలకి అత్యవసరమైన ప్రాధాన్యం గల వస్తువుల దిగుమతులను మాత్రం తగ్గించబోవటము లేదు. మనదేశంలో తయారు కాని మందుల దిగుమతులు గడిచిన అర్థసంవత్సరంలో మోస్తరే ఉంటాయి. దేశములో తయారయ్యేరకాలసరుకులనుమాత్రం దిగుమతి చేసుకోవడమంటూ ఉండదు. ప్రజలువాడుతూన్న మందులలోచాలా భాగం ఉపయోగం దేశములోనే తయారౌతున్నాయి. అవసరమయినముడి పదార్థాలను కనకసమృద్ధిగాసమకూర్చినట్లయితే ఈ మందులు బాగావిరివిగా ప్రజలకి అందుబాటులో ఉండగలవు. ఎక్స్-రేఫిల్ములు, శస్త్ర చికిత్స పరికరాలూ, వైజ్ఞానికపరికరాలు, ఇలాంటి వస్తువులకి లైసెన్సు లివ్వడంలోకూడా మార్పులేదీ లేదు.

ప్రజలకు అత్యవసరమైన సరుకులలో నూలువస్త్రాలుకూడాచేరతాయి ముడిపత్తి కొంత దిగుమతి చేసుకోబోతున్నాము. అదీ దేశంలో ఉత్పత్తి అయ్యే పత్తి కలిపితే దేశంలో వాడకానికే కాక యెగుమతి చేయడానికి కూడా సరిపడే మాలువస్త్రం తయారుకాగలదు. విలాస వస్తువుల దిగుమతులను ప్రస్తుత అత్యవసర పరిస్థితిదృష్ట్యా బాగా తగ్గించి వేశారు సహజముగా. ఈ రకం వస్తువుల తయారీకి అవసరమయిన ముడి పదార్థాల దిగుమతికి కూడా తగ్గింపు వర్తిస్తుంది. మోటారు కార్లు రెఫ్రిజిరేటర్లూ, ఎయిర్ కండిషనర్ల ఉత్పత్తి బాగా తగ్గిపోవలసి ఉంటుంది. అయితే ఈ రకం సరుకుల ఉత్పత్తి దేశంలోని మొత్తం పారిశ్రామిక ఉత్పత్తితో పోల్చిచూస్తే అవి స్వల్పం. పారిశ్రామికోత్పత్తి మొత్తం మీద దేశంలో హెచ్చుగానే ఉంటుంది. 1961 వ సంవత్సరం మొదటి తొమ్మిది నెలలలో కంటే ఈయేడు అదే కాలములో పారిశ్రామికోత్పత్తి ఎనిమిది శాతంఎక్కువగాఉంది. ముందుముందు పరిస్థితి ఎలా ఉంటుందోనని నిరాశ చెందవలసిన అవసరం యేమీలేదు. మన అవుళి పరిశ్రమలకు అది ప్రధానమయిన ముడిపదార్థాలు పత్తి, వారెండూకూడా పుష్కలముగానే లభ్యమవుతున్నాయి. లోహాలు కనక మరింత యెక్కువగా లభ్యమయితే ఇంజనీరింగు రంగంలో ఉత్పత్తి పెరగడానికి దోహదం కలుగుతుంది.

పంచదార, సిమెంటు, కాగితము లాంటి మన ప్రధానపరిశ్రమలు చాలా వాటికి దిగుమతి అయ్యే సరుకులతో నిమిత్తమేలేదు. ఉత్పత్తిని పెంచాలనే సంకల్పమే కనక ఉంటే దిగుమతుల ప్రసక్తి వల్ల మనకి ఇబ్బంది యేదీ ఉండనక్కరలేదు. వస్తువుల ధరలు పెరగకుండా చూడవచ్చును కూడా. ప్రజలకి నిజంగా అత్యవసరమయిన వస్త్రాలూ మందులలాంటి వాటికి సంకల్పమే కనక ఉంటే దిగుమతుల ప్రసక్తి వల్ల మనకి ఇబ్బంది ఏదీ ఉండనక్కర లేదు. వస్తువుల ధరలు పెరగకుండా చూడవచ్చును కూడా. ప్రజలకి నిజంగా అత్యవసరమయిన వస్త్రాలూ మందులలాంటి వాటికి కొరత ఏదీ ఉండదు. అయితే ఒక్క సంగతి ప్రతివారూ గమనించాలనుకోండి. అనవసరముగా ఎవరూ ఏ వస్తువూ కొనకూడదు. వ్యాయమైన ధరలకు మించి చెల్లించరాదు. వేర్వేరు సరుకులకూ వస్తువులకూ సరసమయిన ధరలను నిర్ణయించడం, అనిర్ణయించిన ధరలకు ప్రచారం కల్పించడము ద్వారా ఇటు పారిశ్రామికులూ అటు వ్యాపారస్థులూ పరస్పరం సహకరిస్తున్నారు. మనసుందరము కనక ఉన్న సాధన సంపత్తిని పూర్తిగా వినియోగించుకొని తగు విగ్రహంతో వ్యవహరించే పక్షంలో దిగుమతులను తగ్గించివేసినా కూడా అధికోత్పత్తి సాధించడానికి ధరలు నిలకడగా ఉంచుకోడానికి వీలవుతుంది. అదేమంత అసాధ్యము కాదు.

.....

మంచినీటిసరఫరాకు అంతరాయం

హైదరాబాద్, జనవరి 7

హైదరాబాదు వాటర్ వర్క్సు డివిజన్ వారు సికింద్రాబాదు బోట్లుక్లబ్బు వద్ద నీటి కుళాయి బంక్షను మరమ్మతు చేయవలసిందుగ జనవరి 10 వ తేదీ ఉదయము 10 గంటలనుండి జనవరి 11 వ తేదీ ఉదయము 7 గంటల వరకు ఈ క్రింది ఐస్తిలకు మంచినీటి సరఫరా నిలిపివేయబడుతుంది కావున పనులు తమకు కావలసిన నీరు నిలువ చేసుకొనవలెను. 1 సికింద్రాబాదు మునిసిపల్ ప్రాంతము, 2 సికిందరాబాదు కంటోన్మెంటు, 3 ఉస్మానియా యూనివర్సిటి, 4 సికింద్రాబాదు సెంట్రల్ రైల్వే ప్రాంతము, 5 కవాడీగూడా, 6 భోలక్‌పూర్, 7 ముషీరాబాదు, 8 బాకారం, 9 జమిస్తాన్‌పూర్ ఆర్. టి. సి. సి. ఐ. బి. ప్రాంతాలు, 10 అజమాబాదు పారిశ్రామిక ప్రాంతము. 11 చిక్కడపల్లి, 12 విద్యానగర్, 13 అడిక్మెట్టు, 14 నల్లకుంట, 15 వాకర్ టౌన్, 16 చిలకలగూడా, 17 సీతాఫల్‌మండి, 18 ఉప్పల్ రోడ్డు సైగల మ్యాట్రిమోనీ రిసర్చి లేబొరేటరీ.

.....

నిజాంసుగర్ ఫ్యాక్టరీ మాజీ జనరల్ మేనేజర్ శ్రీ డి. కె. బ్రహ్మ రాష్ట్రంలోని సహకార చక్కెర మిల్లుల సాంకేతిక సలహాదారుగా నియమింపబడ్డారు.

కటాంగా లీనీకరణకు అదౌలా పథకం

లియోపాల్డువిల్లి, జనవరి 7

కటాంగాను కాంగోలో సంలీనం చేయడానికి ఆరు అంశాల పథకాన్ని కాంగో ప్రధాని అదౌలా నేడు ప్రకటించాడు.

(1) కాంగో పబ్లిక్ సర్వీసు ప్రధాన కార్యదర్శి ఫ్రాంకోయిస్ కాలాలా ఎలిజబెత్‌విల్లికి వంపబడి కటాంగా పరిపాలనను స్వాధీనం చేసుకొనవలసిందుకుతున్నాడు. వస్తుతానికి కటాంగాఆధికారులు విదేశీ సలహాదారులు వారి వారి స్థానాలలో ఉంచబడుతారు.

(2) కటాంగా సైనికులకు ఒక అవకాశము ఇవ్వబడి ఆ తేదీ లోగా కాంగో సైన్యములో చేరినవారు ఉద్యోగములోకి తీసుకోబడుతారు.

(3) కటాంగా విదేశీ వ్యాపారానికి కాంగో కేంద్ర ప్రభుత్వ నిబంధనలు వర్తిస్తాయి.

(4) కటాంగా బ్యాంకు స్వాధీనము చేసుకోబడుతుంది.

(5) కటాంగా బాణము ఉపసంహరింపబడి కాంగో బాణము ప్రవేశపెట్టబడుతుంది.

(6) కటాంగా కరెన్సీ ఉపసంహరణకు తోడ్పడేందుకు అంతర్జాతీయ ద్రవ్యనిధి నిపుణులు కోరబడుతారు.

తరుణము మించిపోనీయకండి

ఆక్షన్ సేలు

13-1-1963 ఆదివారము 10 గంటలకు ఉదయము

ఇసామియాబజార్, సుల్తాన్ బజార్‌కు సమీపమున కుర్మిగూడలో ఎమ్. ఎల్. శాంతాబాయి బంగ్లా వద్ద గల 11 మర్లీలు చిన్న చిన్న యిండ్లు విడివిడిగా వేలంలో అమ్మబడును. కాబట్టి ఈ అనుకూల సమయమును గమనించి మీరు మీ యిష్టప్రకారమైన ప్లాటులను కొనవలెనని కోరుచున్నాము,

వివరములకు:

(1) పా అండ్ కంపెని పబ్లిక్ ఆక్షనర్స్ సెంట్రల్ ప్రాపర్టి కార్పొరేషన్ లిమిటెడ్, హిమాయత్‌నగర్, టెలిఫోన్: 85849,

లేక

(2) ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ అండ్ గవర్నమెంటు ఆక్షనర్సు ఈసామియాబజారు హైదరాబాద్ వారి వద్ద తెలిసికోగలరు,

ప్రకటన

ఇందుమూలమున ఎల్లరకూ తెలియపరుచునది యేమనగా శ్రీయుత హాజిమహమ్మదు ఉమర్ గారి భార్య యగు శ్రీమతి ఖదీజాబీ పేర వున్న పట్టా మరియు ఆమె స్వంతభూములు (వానిలో గల భవనములు వగైరాలతో సహా) పర్వె నెం బర్లు 9-13-19/1 ఇబ్రాహింబాగ్ గ్రామం వెస్టు తాలూకా హైదరాబాదులోగలవి, నా క్లయింటు అయిన శ్రీయుత కె. జనార్దన్ రావుగారి భార్య యగు శ్రీమతి కొత్తమాసు శాంతరత్నమ్మ ఖరీదు చేయనున్నారు. ఈ విక్రయవిషయంలో ఎవరికైన ఏదేని అభ్యంతరము వున్నయెడల ఈ తేదీ నుండి ఒక వారంలోగ నన్నరు అభ్యంతరము నా ఆఫీసులో ప్రవేశపెట్టగలరు. లేనిపక్షము చట్టప్రకారం అనుమతి పొంది విక్రయపత్రం రిజిస్టరు చేయించుకొనబడును.

ఇట్లు

వి. వీరయ్యగుప్త

అడ్వొకేట్,

ఇంటి నెం. 5-1-125, జాగీర్ మొహియుద్దీన్ పాషా, హైదరాబాద్ - (అం. ప్ర.)

ముక్రంజాకు రాష్ట్రపతి అంగరక్షక పదవి

హైదరాబాద్, జనవరి 7

నిజాంనవాబు మనుమడు ప్రిన్స్ ముకర్రంజా రాష్ట్రపతికి అంగరక్షకుడుగా నియమింపబడ్డారు.

రాష్ట్రపతి సైనిక కార్యదర్శి మేజర్ హరిహరాయణసింగ్ డిసెంబరు 29 న ప్రకాశిత లేఖలో యీవిషయాన్ని ప్రిన్స్ ముకర్రంజాకు తెలిపారు. 1952 మే 18 న రాష్ట్రపతి పదవిలోకి వచ్చినప్పటినుండి ఈనియామకం వర్తిస్తుంది.

టెండర్ నోటీసు నెం. 14

దిగువనుదాహరించిన పనులకు ఆంధ్రప్రదేశ్ స్టేట్ పి. డబ్ల్యు. డి. రైల్వేలు, ఎమ్. ఇ. ఎస్. మొదలగువాటిలో రిజిస్టరయివున్న 1 తరగతి కంట్రాక్టర్ల నుండి, ప్రాక్టిక్టు ఇంజనీర్, సెంట్రల్ డ్రగ్స్ ప్రాక్టిక్టు, గాంధీభవన్, హైదరాబాద్-(అం. ప్ర.) కే సీల్డుటెండర్లు కోరబడుతున్నవి.

పని పేరు	కంట్రాక్టు అంచనా	డిపాజిట్ చేయవలసిన	టెండర్ఫారాలు నగదు లేదా మనియార్డరు ద్వారా చెల్లించవలసిన టెండర్ డాక్యుమెంట్ ఖరీదు	పూర్తిచేయవలసిన గడువు
(1) హైదరాబాద్ కూకట్‌పల్లి వద్ద సెంథెటిక్ డ్రగ్స్ ప్రాజెక్టు కాంపస్ ప్రాంతములో (పోలింగ్, మెటలింగ్, కారు పేయుట) రోడ్ల నిర్మాణము,	రు. 2,58,000/-	రు. 6,225/-	రు. 11-22	12 నెలలు
(2) కూకట్‌పల్లి కాంపస్ ప్రాంతములో డ్రాన్స్ నిర్మాణములు స్టీమ్ కాగు చేయుట,	రు. 4,15,600/-	రు. 10,390/-	రు. 25-50	15 నెలలు

(1) టెండర్లు 31-1-1963 సా॥ 2-30 వరకు తీసుకోబడును.
(2) టెండర్లు 31-1-1963 సా॥ 4-0 గం॥ కు దిగువవారిచే తెరువబడును.
(3) అంశముల షెడ్యూలులో టెండరుఫారము, స్పెసిఫికేషనులు 16-1-63 నుండి 28-1-63 వరకు పనిరోజులలో ఉ॥ 10-0 నుండి సా॥ 2-30 వరకు అమ్మబడును.
(4) ఇన్‌కంటాక్స్ క్లియరన్స్ సర్టిఫికెట్ వంపించగల కంట్రాక్టర్లు మాత్రమే పనికి టెండరు పంపుటకు అర్హులు.
(5) ఎమ్. డి. ఎస్. ఎస్. మధ్యాను హైవేస్ మాన్యువల్ ప్రకారము పని నిర్వహించవలెను.
(6) గెలుపొందిన టెండరుదారు ప్రాక్టిక్టు అధికారులచే తుదినిర్ణయం చేయబడిన ప్రకారం పనిపొందిన 8 రోజులలోపు అగ్రిమెంటు ప్రాసి యివ్వవలెను.
(7) కోరబడిన డిపాజిట్ పైకం ఇండియన్ డ్రగ్స్ అండ్ ఫార్మస్యూటికల్స్ లిమిటెడ్ పేర స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, హైదరాబాద్ నందు చెల్లించవలెను. హైదరాబాదు లోని ఏ షెడ్యూలుబ్యాంకులో నైనా మార్చుకొనుటకు వీలయినవి డ్రాఫ్టులు కూడా పైవారిపేర చెల్లించుటకు అంగీకరించబడును. అయితే చెక్కులు అంగీకరించబడవు.
(8) కంట్రాక్టర్లు టెండరు డాక్యుమెంట్లు పొందుటకు పూర్వము కోరే యెడల స్టేట్ పి. డబ్ల్యు. డి. రైల్వేలలో గల రిజిస్ట్రేషన్ కాపీని చూపించవలెను.
(9) బయటప్రదేశముల లోని కంట్రాక్టర్లు టెండరు డాక్యుమెంట్లు కావలసినవారు డాక్యుమెంట్ల ఖరీదు చెల్లించిన మనియార్డరు రసీదును అతివరచి సరైన సమయములోపు అందునట్లు పంపగలరు పోస్టల్ ఆలస్యమునకు ఈ సంస్థ బాధ్యత వహించదు.

ఇండియన్ డ్రగ్స్ అండ్ ఫార్మస్యూటికల్స్

తేది: 28-12-1962 (టి. వీరభద్రరావు)
"గాంధీభవన్" ప్రాజెక్టు ఇంజనీర్.
హైదరాబాద్-(అం. ప్ర.)

మంచి ఆరోగ్యానికి కీలకం

స్వస్తిక్
మెడిసినల్ కేస్టర్ ఆయిల్

Shilpi S.O.M. 7 Tel. స్వస్తిక్ ఆయిల్ మిల్స్ లిమిటెడ్, హైదరాబాద్

11-1-63 శుక్రవారం ఉ॥ 11-30 కు గొప్ప విడుదల

వర్మా ప్రొడక్షన్స్:

ఆంఖ్ మిచోలి

నా॥ మాలాసిన్హా, శేఖర్, అనూప్‌కుమార్, వజీర్.

దర్శకత్వం: రవీంద్ర దేవ్ లిబర్టీ- బషీర్‌బాగ్. హైదరాబాద్

సంగీతం: చిత్రగుప్త. ప్రకాశ్- మంగళ్‌హాట్ హైదరాబాద్

రెండు థియేటర్లలో 4 ఆటలు: ఉ॥ 11-30, 2-30, 7-30, 10-30

మినర్వా-సికింద్రాబాద్

శుక్ర, శని, ఆది 3 ఆటలు: 2-30, 7-30, 10-30

శ్రీ బాలాజీ పిక్చర్స్ విడుదల.

Edited printed and published by N. NrothmReddy M. A
for the Golkonda Publication Ltd at Golkonda
Printing Press Hyderabad (A. P.)